



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఉత్తరాంధ్ర**

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 19-5-2025 పేజీలు: 14


# విశాఖ బీచ్ రోడ్డులో ఘనంగా తిరంగా యాత్ర



2వ పేజీలో

బీచ్ రోడ్డులో తిరంగ యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యేలు, ప్రజలు

## కారు లాక్ పడి
# నలుగురు చిన్నారులు మృతి




2వ పేజీలో

### లోకోషెడ్‌లో అధునాతన
# లోకోమోటివ్ తయారీ

- ఉత్సవ పూర్వకంగా ప్రారంభించిన డీఆర్ఎం బొహ్రా
- ఆల్ ఇండియా ఎలక్ట్రిక్ లోకో క్యాబ్ పోటీ కోసం ఈ నూతన ఎలక్ట్రికల్ ఇంజన్‌ను రూపకల్పన



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్ :** తూర్పు కోస్తా రైల్వే పరిధిలోని వాల్తేరు ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో అధునాతన సౌకర్యవంతమైన ఇంజన్‌ను తయారు చేశారు. వాల్తేరు సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బి షణ్ముఖ రావు మార్గదర్శకత్వంలో కార్యాచరణ నైపుణ్యం కలిగిన సిబ్బంది ఈ నూతన రైలింజన్‌ను రూపొందించారు. త్వరలో జరుగనున్న ఆల్ ఇండియా ఎలక్ట్రిక్ లోకో క్యాబ్ పోటీ కోసం ఈ నూతన ఎలక్ట్రికల్ ఇంజన్‌ను రూపకల్పన చేశారు. రెట్రోఫిటెడ్ క్రూ డెస్క్, మెరుగైన క్యాబ్, డక్టింగ్, వెంటిలేటెడ్ ఇంప్రూవ్డ్ సీట్లు, మెరుగైన డ్రైవింగ్ సౌకర్యం కోసం సుపీరియర్ సీటింగ్, మోటార్-ఆపరేటెడ్ సైడ్ విండో షట్టర్లు, కాషన్ ఆర్డర్ డిస్ప్లే, రియర్ వ్యూ కెమెరా, రేడియం స్టిక్కర్లతో యాంటీ-స్లిప్ ఫ్లోరింగ్, డ్రైవర్ టూల్ బాక్స్, అడ్జస్టబుల్ క్యాబ్ స్పాట్ లైట్లు లోకో ఇంజిన్‌కు చేసిన కొన్ని ముఖ్యమైన ఫీచర్స్ అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేశాయి. త్వరలో బనారస్ లోకోమోటివ్ వర్క్స్ (బీఎల్ఎండబ్ల్యు)లో జరగనున్న ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా ఎలక్ట్రిక్ లోకో క్యాబ్ పోటీలో ఈ ఇంజన్‌ను ఎంపిక చేశారు. విశాఖలో సింగారించుకున్న (తరువాయి 2వ పేజీలో)




- విశాఖలో శరవేగంగా అంతర్జాతీయ స్టార్ హోటల్స్ నిర్మాణాలు
- భీమిలి మండలం అన్నవరంలో 40 ఎకరాల్లో ఒబెరాయ్ 7 స్టార్ రిసార్ట్
- ఈ భూమి పక్కనే మే ఫెయిర్‌కు మరో 40 ఎకరాల్లో హోటల్
- సుమారు రూ.800 కోట్లతో ప్రాజెక్టుల పరుగులు

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

పర్యాటక రంగంలో పరుగులు పెడుతున్న విశాఖపట్నం వైపు దిగ్గజ సంస్థలు అడుగులు వేస్తున్నాయి. టూరిజంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా హోటల్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న ఒబెరాయ్, మే ఫెయిర్ సంస్థలు విశాఖలో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఒక్కో సంస్థ రూ.400 కోట్ల అంచనా వ్యయంతో 7 స్టార్ బీచ్ రిసార్టుల నిర్మాణాలు చేపట్టాయి. వీటికి భీమిలి మండలం అన్నవరం సాగరతీరంలో 40 ఎకరాలు చొప్పున గత ప్రభుత్వంలో స్థలాన్ని కేటాయించిన విషయంలో తెలిసిందే. వీటితో పాటు ఆర్‌కే బీచ్ ప్రాంతంలో కూడా గేట్ వే హోటల్ స్థలంలో భారీ హోటల్ నిర్మాణానికి వరుణ గ్రూప్ సిద్ధమైంది. పర్యాటకంగా విస్తృత అభివృద్ధి చెందుతున్న విశాఖలో స్టార్ హోటళ్లు, రిసార్టుల ఏర్పాటుకు ప్రముఖ అతిథ్య రంగ దిగ్గజ సంస్థలు పోటీ పడుతున్నాయి.



### విశాఖలో విదేశీ పర్యాటకుల సందడి

విదేశీ పర్యాటకులు విశాఖని సందర్శించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వైజాగ్‌లో అంతర్జాతీయ సౌకర్యాలతో కూడిన పర్యాటక హోటల్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా హోటల్స్ రంగంలో దిగ్గజమైన ఒబెరాయ్, మే ఫెయిర్ రిసార్టులు విశాఖలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా.. 2023లో భూముల కేటాయింపులు జరిగిపోయాయి.

### శరవేగంగా 7 స్టార్ రిసార్టుల నిర్మాణాలు

భీమిలి సమీపంలోని అన్నవరం సముద్రతీరంలో ఒబెరాయ్, మే ఫెయిర్ 7 స్టార్ రిసార్టుల నిర్మాణ పనులు (తరువాయి 2వ పేజీలో)

సూర్య
www.suryaa.com
సోమవారం 19 మే 2025

## సామాజిక భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం 3 వ జోన్, 17వ వార్డులో పెదవాల్తేరు దళయివారి వీధి లో ప్రజల వినియోగం, సౌకర్యం కొరకు జీవీఎంసీ సామాజిక భవనాన్ని నూతనంగా నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమైనదని, వార్డు ప్రజలందరూ ఈ సామాజిక భవనాన్ని అవసరాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వి ఎమ్ ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ గోపాల్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య తో కలిసి దళయివారి వీధిలో జీవీఎంసీ నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అన్ని వార్డులలో ప్రజల కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, అలాగే ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల్లో భాగంగా ప్రజా అవసరాల నిమిత్తం 17వ వార్డు పెదవాల్తేరు దళయివారి వీధి లో 66 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో నూతనంగా అన్ని సౌకర్యాలతో కూడిన సామాజిక భవనాన్ని ప్రజల కొరకు నిర్మించిందన్నారు. ఈ సామాజిక భవనం వార్డులో గల ప్రజలందరూ వార్డు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సామాజిక సమావేశాలకు, సమీక్షలకు వినియోగించుకోవాలని, ఇంటి మాదిరిగా సామాజిక భవనాన్ని నిత్యం పరిశుభ్రతతో పరిరక్షించుకోవాలని మేయర్ ప్రజలకు తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మేయర్ గా పదవిని అధిరోహించినప్పటి నుండి జీవీఎంసీ పరిధిలో ప్రజల కొరకు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నందుకు, అలాగే నేడు దళయివారి వీధిలో సామాజిక భవనం నూతనంగా నిర్మించి ప్రారంభించినందుకు మేయరుకు అభినందనలు తెలుపుతూ తూర్పు నియోజకవర్గంలో జీవీఎంసీ మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు సహాయ సహకారాలు అందించాలని మేయర్ ను శాసనసభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మూడవ జోనల్ కమిషనర్ కె.శివ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పద్మావతి, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 20న ఉచిత కంటి వైద్య శిబిరం

### ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గరుగుబిల్లి, మే 18, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని శ్రీసత్య సాయిబాబా మందిరం ఆవరణలో ఈ నెల 20 వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరంను ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు.విశాఖ పట్నం శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు ఈవైద్య శిబిరములో తనిఖీలు నిర్వహించ నున్నారు.ఈమేరకు కంటి వైద్య శిభిరంలో రావుపల్లి గ్రామంతో పాటు గరుగుబిల్లి, కొత్తూరు, తదితర గ్రామాలకు చెందిన వారు ఉచిత కంటి వైద్య శిబిరమును సద్విని యోగం చేసుకోవాలని ఆశయ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చుక్క జగమ్, పళ్ళెం భార్గవ్ రాము, మ్రాపు శంకరరావులు తెలిపారు. ఈవైద్య శిబిరంలో ఆపరేషన్లకు గుర్తించిన వారిని విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ లో ఆపరేషన్లు చేయడం జరుగు తుందని క్యాంపు కోఆర్డినేటర్ సి హెచ్ వెంకటరమణ తెలిపారు.

## నలుగురు చిన్నారులు మృతి

**విజయనగరం క్రైమ్, మే 18, మేజర్ న్యూస్:** విజయనగరం మండలంలో ద్వారపూడిలో ఘోర విషాదం చోటు చేసుకుంది. చిన్నారులను కారు రూపంలో మృత్యువు కబళించింది. గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులు కారు లాక్ పడి మృతి చెందగా వీరిలో ఇద్దరు చిన్నారులు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఆదివారం ఉదయం ఈ నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. తల్లిదండ్రులంతా ఉదయం నుంచి వెతికినప్పటికీ కనిపించలేదు. అయితే గ్రామంలో మహిళా మండల కార్యాలయం వద్ద ఆగి ఉన్న ఒక కారులోకి నలుగురు చిన్నారులు సరదాగా కూర్చునేందుకు వెళ్లి కారు డోర్ వేసారు. దీంతో కారు డోర్ లాక్ పడడంతో ఊపిరి ఆడక మంగి బుచ్చిబాబు, భవాని దంపతుల కుమారుడు ఉదయ్ (8), బూర్లు ఆనంద్ ఉమా దంపతుల ఇద్దరు కుమార్తెలు చారుమతి (8) చరిష్మా (6), కంది సురేష్ అరుణ దంపతుల కుమార్తె మనస్విని మృతి చెందారు.

## విశాఖ బీచ్‌రోడ్డులో ఘనంగా తిరంగా యాత్ర



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన నేపథ్యంలో త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంఘీభావంగా ఆదివారం సాయంత్రం విశాఖ బీచ్ రోడ్డులో భారీ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. బీచ్ రోడ్డు పార్క్ హెూటల్ నుండి ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వరకు తిరంగ యాత్రలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవాస వర్మ , బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహ రావు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జి , వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ , బీజేపీ నగర అధ్యక్షుడు పరశురామ రాజు , కార్పొరేటర్ లు, జన సైనికులు, వీర మహిళలు, టీడీపీ, బిజెపి, జనసేన శ్రేణులు పాల్గొన్నారు. మన దేశ రక్షణకు భారత సైనికుల నిరంతర కృషి, శ్రమ, త్యాగం, పట్టుదల పట్టుకొమ్మలని తెలుపుతూ తిరంగా యాత్రలో భారత్ మాతాకి జై అనే నినాదాలతో జాతీయ సమైక్యత ఉట్టిపడేలా ర్యాలీ నిర్వహించారు.

## గుచ్చిమి సచివాలయ సిబ్బందితో సమావేశం



**సీతానగరం, మే 18, మేజర్ న్యూస్:** ఈనెల 21-23 వరకు సచివాలయల సందర్శనకు విచేయుచున్న ఐఎఎస్ అధికారుల పర్యటన సందర్భంగా సీతానగరం మండలం గుచ్చిమి సచివాలయం సిబ్బందితో ఎంపీడీఓ, ఎం.ఎల్.ఎన్ ప్రసాద్. ఈవోపీఆర్డి వర్మ సమీక్షా సమావేశం నిర్వహించి సచివాలయాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి అవసరమగు సూచనలు జారిచేశారు. అధికారులకు సమర్పించాల్సిన నివేదికల తయారీలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే గ్రామంలోని పారిశుధ్య స్థితిని పరిశీలించి సూచనలువ్వడమైనది. అనంతరం అధికారులు చేయు పల్లె నిద్ర ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి పి ధనలక్ష్మి తో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## అటు ఒబెరాయ్.. ఇటు మే ఫెయిర్

వేగంగా జరుగుతున్నాయి. బీచ్ వ్యూ పాయింట్‌లో అద్భుతంగా ఈ స్టార్ హెూటల్ నిర్మాణాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా వీటిని తీర్చిదిద్దుతున్నారు. ఈ నిర్మాణ పనులను రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ గత శుక్రవారం స్వయంగా పరిశీలించారు. మరో మూడేళ్లలో ఈ రిసార్టులు పర్యాటకులకు అతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు నిర్మాణదారులు చెప్పారు. వీటితో పాటు బీచ్ రోడ్డులో వరుణ గ్రూప్ కూడా భారీ హెూటల్, సర్వీస్ అపార్ట్‌మెంట్స్, షాపింగ్ మాల్ నిర్మాణ పనులను వేగవంతం చేసింది.

### ఏజెన్సీలోనూ ఒబెరాయ్.. క్లబ్ మహీంద్రా..?

విశాఖతో పాటు ఏజెన్సీ ప్రకృతి అందాల్లోనూ పెట్టుబడులు పెట్టేందుకు ఒబెరాయ్ గ్రూప్ ఆసక్తి చూపిస్తోంది. పాడేరు రీజియన్ పరిధిలో టూరిజం సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. విశాఖ మన్యంలోని అందాల్ని తిలకించేందుకు ఆసక్తిగా వచ్చే దేశ, విదేశీ పర్యాటకుడు.. ఆ ప్రాంతంలో ఏఏ వనరులు, వసతులు కావాలని కోరుకుంటాడో.. వాటన్నింటినీ ఒకే ప్రాంతంలో అందించేలా టూరిజం సెంటర్ ఉండబోతోంది. రిసార్టులు, హెూటల్, టూరిజం ప్యాకేజీలు, ఇతర సౌకర్యాలన్నీ వన్ స్టాప్ సొల్యూషన్‌గా ఒబెరాయ్ సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మొత్తంగా ఉమ్మడి విశాఖపట్నంలో మొత్తం రూ.400 కోట్ల వరకూ పెట్టుబడులు పెట్టేందుకు ఒబెరాయ్ సంస్థ సిద్ధమవుతోంది. అదేవిధంగా.. రిసార్టులకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన క్లబ్ మహీంద్ర సంస్థ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. వైజాగ్ నగరంలో రిసార్టులు నిర్మించాలని భావిస్తున్నట్లు అధికారులతో సంప్రదింపులు జరిపారు. అయితే.. ఏజెన్సీని పర్యాటక డెస్టినీగా మార్చాలన్న సంకల్పంతో ఉన్న ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా.. పాడేరు, అరకులో రిసార్టులు నిర్మిస్తే అద్భుతంగా ఉంటుందని క్లబ్ మహీంద్ర ప్రతినిధులకు అక్కడి టూరిస్ట్ స్పాట్స్‌కు సంబంధించిన వివరాల్ని అందించారు. త్వరలోనే ఈ సంస్థ ప్రతినిధుల బృందం కూడా విశాఖలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. మూడు దిగ్గజ సంస్థలు విశాఖ వైపు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ఊతం అవుతుందని జిల్లా అధికారులు భావిస్తున్నారు.

## లోకోమోటివ్ తయారీ

ఈ నూతన ఇంజన్ డబ్ల్యుఏపీ 7 లోకోమోటివ్ 37419లో వినూత్నమైన, సిబ్బందికి అనుకూలమైన మార్పులను ప్రవేశపెట్టడాన్ని , అప్‌గ్రేడ్ చేసిన లోకోమోటివ్‌ను విశాఖపట్నంలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ఉత్సవపూర్వకంగా జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ షణ్ముఖరావు బృందం ప్రదర్శించిన అంకితభావం, ఆవిష్కరణలను గుర్తించిన డీఆర్ఎం బొహ్రా వెంటనే రూ. 5 వేల నగదు పురస్కారాన్ని ప్రకటించి అభినందించారు. ఈ సందర్భంగా లలిత్ బోహ్రా మాట్లాడుతూ, "ఈ మార్పులు సిబ్బంది సంక్షేమం , కార్యాచరణ శ్రేష్ఠత పట్ల ఉద్యోగుల నిబద్ధతను ప్రతిబింబిస్తాయని, వారి వినూత్న విధానానికి బృందాన్ని అభినందిస్తున్నానన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



**బొబ్బిలి,మే 18: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గాని కి చెందిన కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వారికి సాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అందజేశారు. బొబ్బిలి మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన పొట్నూరు గణపతి కి రూ5,72,573, బొబ్బిలి పట్టణం 6వ వార్డుకి చెందినకనకం విజయలక్ష్మి కి రూ2,00,000/- అందజేశారు.బొబ్బిలి పట్టణం స్వామివారి వీధికి చెందిన నాయుడు జగదీశ్ కుమార్ కి రూ2,00,000, రామభద్రపురం మండలం, జన్నివలస గ్రామానికి చెందిన గెడ్డ శరత్ గణేష్‌కి రూ95,165 అందజేశారు. బొబ్బిలి పట్టణం 6వ వార్డుకి చెందిన ( కోరాడ పద్మావతి కి రూ50,000 లు ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు తో పాటు రౌతు రామమూర్తి నాయుడు, సుంకరి సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## 29న చిననందిపల్లిలో మరిడిమాంబ పండుగ

### – పండుగ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, మే 18, మేజర్‌న్యూస్:** మండలం చిననందిపల్లిలో ఈనెల 29న శ్రీమరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం నిర్వహించనున్నారు. పండగకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పండగ రోజున పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ పూడి సత్యారావు, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదాని హైడ్రోపవర్ ప్లాంట్ ను అడ్డుకుంటాం

### – విల్లంబులు చేతబట్టి నిరసన తెలిపిన గిరిజనులు



**దేవరాపల్లి, మే 18, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతలపూడి మారిక గ్రామాలు మధ్యలో నిర్మించనున్న అదాని హైడ్రో పవర్ ప్లాంట్ ను అడ్డుకుంటామని గిరిజనులు స్పష్టం చేశారు. ఆదివారం కోత్తూరు చింతలపూడి గ్రామాల్లో గిరిజనులు సంప్రదాయ విల్లుభులు పట్టుకోని నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న పాల్గొని మాట్లాడారు. అదాని లూప్ పంపుడు స్టోరెజి పవర్ ప్లాంట్ నిర్మాణం కోరకు అధికారులు ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ అడవి బాట పట్టడం అంటే అడవులను తాకట్టు పెట్టడం కాదన్నారు. గిరిజనులు బ్రతుకులు నాశనం చేయడానికి అడవి బాట పట్టి నట్లు గిరిజనులకు అర్థమవుతుందని తెలిపారు. రైవాడకు నీళ్లు వచ్చే జీవనది అయిన శారదా నదిపైన ప్రాజెక్టులు కడితే రైతులకు సాగు నీటికి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. వేపాడ మండలం కరక వలస పంచాయతీ శివారు మారికలో 213 ఎకారాలు భూమి తీసుకోని హైడ్రోపవర్ పవర్ ప్లాంట్లు నిర్మాణం చేయాలని నిర్ణయాన్ని అక్కడ గిరిజనులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. గిరిజనులు అభి ప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఎటువంటి పనులు చేపట్టాలని చూసిన తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంతం లో హైడ్రోపవర్ ప్లాంట్లు పెట్టోద్దని గత కోంత కాలంగా గిరిజనులు ఆందోళన చేస్తుంటే మరో పక్కన అనుమతులు ఇవ్వడానికి రహస్యం సర్వేలు చేసి, ఇప్పుడు అడ్డగోలుగా అనుమతి ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం చేతగాని ప్రభుత్వం దట్టమైన అటవీ ప్రాంతాన్ని అదానికి ఎలా కట్ట బెడుతున్నారని ప్రశ్నించారు. అదాని కన్ను రైవాడ ప్రాజెక్టుపై పడిందని తెలిపారు. రైవాడ ప్రాజెక్టుకు వచ్చే శారదా నదిపైన పెదకోట ప్రాంతంలోని చల్లగెడ్డలపై అదాని కన్ను పడిందన్నారు. ఈ రెండు అత్యంత కీలకమైన జీవనదులపై పవర్ ప్లాంట్ నిర్మించడం వలన రైవాడ ఆయకట్టు రైతులకు సాగునీటికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎర్రునాయుడు, ఈశ్వరావు, వి. శోభన, ఎం. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడును విజయవంతం చేయాలి

### – మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పిలుపు



**దేవరాపల్లి, మే 18, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గం పరిధిలోని ఘాట్ రోడ్ జంక్షన్ లో నేడు (సోమవారం) జరగనున్న మినీ మహానాడును విజయవంతం చేయాలని దేవరాపల్లి టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడునాయుడు కోరారు. ఈ మేరకు ఆదివారం రైవాడ జలాశయ అతిథి గృహం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ.. టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి మినీ మహానాడును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మినీ మహానాడులో ముఖ్య అతిథులుగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు తదితర సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు. మండల వ్యాప్తంగా 300 మందికి పైగా మినీ మహానాడుకి తరలించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, టిడిపి సీనియర్ నాయకులు శరకాన సూర్యనారాయణ, కర్రి నాయుడు, చిన్నారావు, శెట్టి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ కీలక సమావేశం




**అచ్చుతాపురం, మే 18, మేజర్‌న్యూస్:** వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు కుమార్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే.. మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కొత్త తరహా పాలన అందిస్తానన్నారు. మూడుపార్టీల నాయకులు ఐక్యంగా పనిచేయడం వల్ల విజయం సులభమైందన్నారు. విజ యానికి కృషిచేసిన కార్యకర్తలు, నాయకులు అందరికీ అందరికీ న్యాయం జరి గేలా ముందుకెళ్లామని తెలిపారు. ప్రజలు చూపించిన అభిమానం మర్చిపోలేనిదన్నారు. ప్రజలకు, కష్టపడిన కార్యకర్తలకు నిత్యం గ్రామాల్లో పథకాలపై మండలంలో నాయకులు వివరించాలని ఆయన అన్నారు,ఎలమంచిలి నియోజకవర్గం అందుబాటులో ఉంటూ సుప రిపాలన ఇవ్వడానికి ప్రతి కార్యకర్త కలిసి పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పసలమరమ్మా తల్లి పండగ



**రావికమతం, మే 18, మేజర్‌న్యూస్:** మండలం లో గుమ్మాల్లపాడు గ్రామం లో ఆదివారం పసలమారమ్మా పండగ ను రైతులు ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరములకు ఒకసారి పండగ చేయడం ఇ గ్రామ రైతులు కు ఆనవాయితీ. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అన్ని పాడి పశువులు, పశువులు అన్నింటినీ అమ్మవారి ఆలయానికి తీసుకొచ్చి విటి భాద్యత తీసుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తారు పాడి పంటలు సమృద్ధిగా ఇవ్వాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

## మడుతూరు గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సుడిగాలి పర్యటన



**అచ్చుతాపురం, మే 18, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం మడుతూరు గ్రామంలో ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ద్విచక్ర వాహనంపై సుడిగాలి పర్యటన చేశారు. మడుతూరు జంక్షన్ నుండి స్పెషల్ ఎకానమిక్ జోన్ వరకు కంపెనీలకు వచ్చే బస్సులు ఇతర వాహనాలకు రోడ్డు మార్గం ఏర్పాటు చేయడానికి స్థలం పరిశీలించారు. ఈ రోడ్డు కారణంగా అచ్యుతాపురం జంక్షన్ కి ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని ఎమ్మెల్యే గారు అన్నారు .అదేవిధంగా బార్క్ రోడ్డు నుండి మడుతూరు గ్రామం మీదుగా కంపెనీలకు రోడ్డు కలిపే విధంగా ప్రణాళికలు రచించాలని స్పెషల్ ఎకనామిక్ జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు ఈ రోడ్డు ఏర్పాటుతో మడుతూరు గ్రామం దశ దిశ మారుతుందని ఆయన అన్నారు .అదేవిధంగా గ్రామ మొత్తం పచ్చదనం పరిశుభ్రత గా ఉండాలని గ్రామంలో ఎక్కడ కూడా చెత్త వేయరాదని రోడ్డుకి ఇరువైపులా గ్రామంలో ఎక్కడ కూడా చెత్త వేయకుండా గ్రామ ప్రజలు అధికారులు కూటమి నాయకులు పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీ వేణి తెలుగుదేశం పార్టీ నాయకులు శనివాడ ఆనందరావు, సుంకర శ్రీనివాసరావు, దేశంశెట్టి సన్యాసినాయుడు, జనసేన పార్టీ నాయకులు నీరుకొండ సంతోషరావు శనివాడ నూకు నాయుడు ,శనివాడ చిన్ని, వెలంశెట్టి శశి రావు ,జనపరెడ్డి నాగమణి, మార్లపల్లి సుజాత పెదపాటి శివాజీ కృష్ణ ఎర్రం శెట్టి రాజు నగిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వివాహంలో వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే యువి రమణ రాజు



**అచ్చుతాపురం, మే 18, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజక వర్గంలో ఎలమంచిలి మండల ఎంపీపీ బోదేపు గోవిందు కుమారుడు వివాహ కార్యక్రమానికి, గొర్లె అప్పలనాయుడు కుమార్తె వివాహ కార్యక్రమా నికి, మునగపాక మండలం పల్లపుఆనందపురం గ్రామం ముఖ్య నాయకులు కర్రీ మురళి మేనకోడలు రజస్వల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పలపాటి వెంకట రమణ మూర్తి రాజు (కన్నబాబు రాజు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది ఆయనతో నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## చోడవరం షుగర్ ఫ్యాక్టరీని ఆర్థికంగా ఆదుకోవాలని సంతకాల సేకరణ



**రావికమతం, మే 18, మేజర్‌న్యూస్:** ఆర్థిక ఇబ్బంది లతో సతమత అవుతున్న చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ని ఆదుకోవాలని ఆదివారం రైతులు సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఫ్యాక్టరీ కి సరఫరా చేసిన చెరకు కు ఇంతవరకు తగిన మొత్తం చెల్లించలేదని, అలాగే సిబ్బంది కి కూడ వేతనాలు ఇవ్వలేదని వినతి పత్రం పై ఫ్యాక్టరీ పరిధి లో రైతులు అందరూ సంతకాలు చేసి ముక్యమంత్రి పంపానున్నామని యూనియన్ నాయకులు భాస్కర్ రావు తెలిపారు.

# చంద్రబాబుతోనే గ్రామాలు అభివృద్ధి



**బాడంగి, మే 18, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మెన్ తెంటు లక్ష్మ నాయుడు లు అన్నారు ఆదివారం మండలంలోని పి. వెంకంపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఇరువురు నాయకులు చేతులు మీదుగా క్రీడా ప్రాంగణం మును ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పల్లె బంగారం తదితర పథకాలు ద్వారా గ్రామాలన్నింటినీ పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తుందని వారన్నారు క్రీడలు మానసిక ఉల్లాసానికి సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని కావునా ఈ నూతన క్రీడా ప్రాంగణం మును యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో మరింత జరగాలంటే ప్రజల్లో మార్పు రావాలని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ఉన్నప్పుడు మన గ్రామాల్లోకూడా ప్రజల కోసం పనిచేసే నాయకుడును ఎన్నుకోవాలని అప్పుడే గ్రామాలన్నీ మరింత అభివృద్ధి చెందుతాయని అలాగయితే గ్రామాలు మరింత అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలను మేమంతా అందిస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబి నాయన



**బాడంగి, మే 18, మేజర్ న్యూస్:** మండలంలోని ముగడ గ్రామానికి చెందిన మత్స వేణమ్మ , కు 1,70, 417 రూపాయలు చెక్కును అల్లు పాల్తేరు గ్రామానికి చెందిన అల్లు అరుణకు 65983 రూపాయల చెక్కును తెర్లాం మండలం వెలుగువలస గ్రామానికి చెందిన మహంతి శాంతి కు 1, 48, 799 రూపాయల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే బేబీ నాయన బుడా చైర్మెన్ తెంటు లక్ష్మనాయుడు లు చేతులు మీదుగా పంపిణీ చేశారు తెంటు గెస్ట్ హౌస్ వద్ద ముగ్గురు మహిళలకు చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఇరువురు నాయకులు మాట్లాడుతూ ఇటీవల తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య చికిత్సల కోసం వారు కుటుంబాన్ని ఆధారపడే స్థితిలో ఉండటంతో, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ విషయాన్ని గుర్తించి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు గారి సూచన మేరకు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఆర్థిక సహాయం మంజూరు చేయబడ్డాయి అని ఈ ఆర్థిక సహాయం ద్వారా వారి కు అవసరమైన వైద్యచికిత్సలు పొందే అవకాశముంది అని వారు అన్నారు .

గత ప్రభుత్వం హాయంలో అయితే ఇటువంటి నిధులు రావాలంటే సంవత్సరాలు గడిచేవని కానీ నేటి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వస్తుందని దానిలో భాగంగానే త్వరగా ఈ నిధులను వారికి ప్రభుత్వ మంజూరు చేసిందని వారు అన్నారు ఈ చర్యకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వెంటనే వాటికి కృషిచేసిన ఎమ్మెల్యే బేబీ నాయన కు బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు కు ఆర్థిక సహాయము పొందిన వారు మరియు వారి కుటుంబ సభ్యులు ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం, మాజీ ఎంపీపీ బి త్రినాథ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# 'కోట్ల' దాతృత్వం



**పూసపాటిరేగ, మే 18, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మికత తో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు తన సొంత సొమ్మును వినియోగిస్తూ సమాజ హితానికి కోట్ల రఘు ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్నారు. 15 ఏళ్ల నుంచి తన స్వగ్రామైన కొవ్వాడలో ఎటువంటి స్వార్థం లేకుండా తన సొంత సొమ్మును గ్రామానికి ఇంటింటి కొళాయిలు వేసి అపర భగీరధుడుగా పేరు తెచ్చుకున్న కోట్ల రఘు క్రమేణ పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు తన సొంత సొమ్మును వెచ్చిస్తూ అందరివాడుగా పేరు తెచ్చుకున్న రఘు తాజాగా వెల్దురు పంచాయతీ కిలుగు పేట గ్రామానికి రామాలయ నిర్మాణం చేపట్టడంతో ఆర్థిక సాయం చేయాలంటూ ఆలయ కమిటీ నిర్వాహకులు కొవ్వాడ లో ఉన్న కోట్ల రఘును ఆదివారం ఆశ్రయించారు. దీనితో స్పందించిన రఘు అడిగిందే తడువుగా గ్రామ పెద్దలు, ఆలే కమిటీ నిర్వాహకులకు రూ.30 వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో దారపు గున్నారెడ్డి, కిలుగు సత్తిబాబు, కిలుగు సత్తి రెడ్డి,రమణారెడ్డి, లక్ష్మణ రెడ్డి, నాయన దామోదర్ పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి అప్పలరాజు ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, మే18, మేజర్ న్యూస్:** మండలంలోని కిలుగు పేట గ్రామానికి చెందిన కోదండ రామాలయ నిర్మాణానికి గోవిందపురం ఉప సర్పంచ్ బాల అప్పలరాజు ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆదివారం ఆర్థిక సాయం చేశారు. ఆలయ నిర్మాణానికి గాను ఆర్థిక సహకారాన్ని అందించాలని కమిటీ నిర్వాహకులు అప్పలరాజును ఆశ్రయించగా అందుకు ఆయన స్పందించారు. కమిటీ నిర్వాహకులకు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అం దజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దారపు గున్నారెడ్డి, కిలుగు సత్తిబాబు, సత్తిరెడ్డి, రమణారెడ్డి లక్ష్మణ రెడ్డి, నాయన దామోదర్ పాల్గొన్నారు.




# ఈ దుర్గంధం కుళ్లు కనిపించలేదా ! ప్రాణాలుపోతేగానీ పట్టించుకోరా..



- **మురుగుతో జ్వరాల బారిన స్థానికులు**
- **యంత్రాంగం నిర్లక్ష్యంపై పీఆర్ చీఫ్ సెక్రటరీకి ఈమెయిల్**
- **ఎం.రావివల్స మురికి కాలువ కథ మొదటికి..**

**మెరకముడిదాం, మే 18, మేజర్ న్యూస్:** మండలంలోని ఎం రావివలస గ్రామం నడి మధ్యలో చేపల చెరువును మించిన దుర్గంధం వెదజల్లుతూ ప్రజారోగ్యాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న మురికి గుంతపై అధికారుల మాటలకు, చేతలకు పొంతనేలేదు. ఈ మురుగు గుంతలో పేరుకు పోయిన కుళ్లు కంపు వల్ల వీధి వాసులే కాకుండా గ్రామస్తులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని ప్రభావం ప్రజారోగ్యంపై చూపడంతో ఆ వీధి వాసులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఈనెల 11, 12 తేదీల్లో మేజర్ న్యూస్ వేర్వేరు కథనాలను ప్రచురించింది. "ఇది వీదా?చేపల చెరువా? శీర్షికతో " ప్రచురితమైన తొలి వార్తకు యంత్రాంగం ఎవరెలా పోతే మాకేంటి అనుకున్నారో ఏమోగానీ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. మరునాడు స్థానికుల ఆగ్రహావేశాలను ప్రతిబింబించేలా "ఎక్కడి చెత్త అక్కడే శీర్షికతో " మరో కథనంతో స్వల్ప కదలిక కనిపించింది. ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శివకుమార్, ఈవో పీఆర్డీ ఐ.విశ్వనాధం వచ్చి మురుగు కుంతను పరిశీలించి, తగు చర్యలు తీసుకునే బాధ్యతను గ్రామ కార్యదర్శి సంగమేశ్వర రావుకు అప్పగించామని మేజర్ న్యూస్ కి తెలిపారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు ఆశించారు. కానీ, నేటికీ సమస్య యథాతథంగా కొనసాగుతోంది. మురుగు అంతకంతకూ పెరుగుతూ కుంత దాటి వీధుల్లోకి వస్తోంది. అసలు ఇంతటి ప్రధానమైన సమస్యపై అధికారులు ఎందుకు దోబూచులాడుతున్నారనేది అంతుబట్టడం లేదు. ఇదిగో పరిష్కారం అంటూ ఎందుకు కాలయాపన చేస్తున్నారో బోధపడడంలేదు. మురుగు పేరుకుపోయి కుళ్ళి కంపుకొడుతూ, మరోవైపు దోమలు, ఈగలు, ఇతర సూక్ష్మక్రిములతో స్థానికులు అనుభవిస్తున్న యాతన ఇంతా అంతాకాదు. వర్ష కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎప్పుడు ఏ అంటువ్యాధులు ప్రబలి ఎవరి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయోనని దినదిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు. సంబంధిత యంత్రాంగం ఎందుకు కుంభకర్ణ నిద్ర నటిస్తున్నదీ ఎవరికీ అంతు చిక్కడం లేదు. ప్రాణాలు పోతేనే గానీ పట్టించుకోరా! అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇంకా నిర్లక్ష్యం వహిస్తే పర్యవసానాలు ఎలా మారుతాయో చెప్పడం చాలా కష్టం. అధికారులు ఎందుకింత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్న ప్రశ్నకు వారినుంచి సమాధానం ఉండదు. సమస్య పరిష్కారం కాకపోవడానికి కొన్ని కారణాలు ఉన్నాయని గ్రామ కార్యదర్శి ఉద్యోగిలా కాకుండా రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఇలా ఉంటే అధికారుల తీరుపై మండి పడుతున్న స్థానికులు కడుపు మండి ఎట్టకేలకు సమస్యను పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి కృష్ణ తేజ దృష్టికి ఈమెయిల్ ద్వారా తీసుకు వెళ్లినట్లు తెలిసింది. అలాగే, డీపీఓ కు కూడా మెయిల్ చేశారు. అధికారులు ఒక్క విషయమై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇలాంటి మురుగు మధ్య వారైతే ఉండగలరా? ప్రజాధనాన్ని వేతనాలుగా తీసుకుంటూ, ఆ ప్రజలకు ప్రాణాంతకంగా మారిన సమస్యపై ఇంత నిర్లక్ష్యమా? ఇప్పటికైనా, స్పందించకపోతే తదుపరి పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# విజయవంతంగా వేసవి విజ్ఞాన తరగతులు



**బాడంగి, మే 18, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశానుసారం, బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో వేసవి విజ్ఞాన తరగతులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు మొత్తం 40 రోజులకు గాను నిర్వహిస్తున్న ఈ శిక్షణా శిబిరంలో భాగంగా, ఆదివారం 21వ రోజు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఇచ్చారు. అలాగే విద్యార్థుల ప్రవర్తన, నీటి సంరక్షణ తదితర సామాజిక అంశాలపై ఆసక్తికరమైన సమాచారాన్ని అందించారు.పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో రైమ్స్ పఠనం, కథల వాచన కార్యక్రమాలు నిర్వహించగా, క్రీడాపరంగా కబడ్డీ పోటీలు నిర్వహించి విద్యార్థులకు మానసిక, శారీరక వికాసానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో మొత్తం 42 మంది విద్యార్థులు పాల్గొనడం గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశకంగా నిలుస్తాయని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆకాంక్షించారు.




## దేశం గర్వించదగ్గ విజయం సైనికుల త్యాగం


### -తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, మే 18, మేజర్‌న్యూస్:** ఉగ్రవాదులపై దాడులు చేసి భారత్ విజయం సాధించిందని, ఈ విజయం కోట్లాదిమంది భారతీయులకు అంకితమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గాంధీ జంక్షన్ నుంచి కృష్ణాపురం జంక్షన్ వరకు తిరంగా ర్యాలీ ఆదివారం నిర్వహించారు. భారతీయులు తీవ్ర వాదంతో పోరాడుతున్నారని, దానిని నియంత్రించడమే దేశం లక్ష్యంగా భావించాలన్నారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ర్యాలీని సాగించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో సింధూర్ ఆపరేషన్ పేరుతో జరిగే యుద్ధంలో భారత్ సైన్యం విరోచితంగా పోరాడి, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు లక్ష్యాన్ని ఎంచుకొని పాకిస్తాన్‌కి తగిన బుద్ధి చెప్పినట్లు తెలియజేశారు.భారత దేశ ఐక్యమత్యాన్ని చాటి చెప్పేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర విజయవంతం కావడం ప్రపంచ దేశాలకు భారత్ సత్తా తెలియటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు.డిసిసిబి చైర్మన్ శివ్వాలా సూర్య నారాయణ,మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, ఆనెపు రామకృష్ణ, తమ్మినేని విద్యాసాగర్,రమేష్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత,కూన ఆంజనేయులు,పాతిన రమణ,పొట్నూరు కొండయ్య, తమ్మినేని శ్రీనివాసరావు,సంపదరావు మురళి,రాడ విజయ్ కుమార్, కణితి విజయలక్ష్మి భాయ్, సిమ్మ మాధవి,బిజెపి నాయ కులు పేడాడ సూరపు నాయుడు, మాజీ సైనిక ఉద్యోగులు,నియోజవర్గం కార్యక ర్తలు,వీర జవాన్ అభిమానులు,జవాన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సిక్కోలు కోసం, ఎర్రన్న విద్య సంకల్పం

### - ఎమ్యెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, మే 18, మేజర్‌న్యూస్:** మెరుగైన సిక్కోలు కోసమే , ఎర్రన్న విద్య సంకల్పమని, ఎంపీ కింజరాపు. రామ్మోహన్ నాయుడు ఆలోచనలకు సలాం అని ఎమ్యెల్యే గొండు. శంకర్ అన్నారు. ఎర్రన్న విద్యా సంకల్పం 2025 కార్యక్రమంలో భాగంగా, డిఎస్సి అభ్యర్థుల కోసం కంప్యూటర్ ఆధారిత డిఎస్సి (ఎస్జిటి), కానిస్టేబుల్ మెయిన్ (ఆఫ్-లైన్ )మాక్ టెస్ట్ పరీక్షలను స్థానిక కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే గొండు. శంకర్ పాల్గొని మాట్లాడుతూ కింజరాపు. ఎర్రన్నాయుడు కుటుంబం అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆధారాభిమానం పొందారని, తండ్రి ఆశయాలకు తగ్గట్టుగా ఎంపీ రామ్మోహన్ నాయుడు తనదైన శైలిలో ప్రజల అభిమానంతో పాటు, వారి కుటుంబంలో సభ్యునిగా మారిపోయారన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న డిఎస్సి అభ్యర్థులు కోసం విద్యా శాఖ మంత్రితో మాట్లాడి వారి నిరీక్షణకు తెరదించి యువ గురుతరానికి అండగా నిలిచారని, ఈ మాక్ టెస్ట్ వాస్తవిక పరీక్షా వాతావరణ అనుభవం కల్పిస్తుందని, రానున్న డిఎస్సి మెయిన్ పరీక్షకు ఇదొక తొలిమెట్టన్నారు. ఇందుకు సహకరించిన కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్, బీజీఆర్ ఫౌండేషన్ బరాటం. శ్రీనివాస చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె. శివ శంకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సహకార సభ్యులు విజయ్, సాగర్, తేజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ సైనికా... అందుకో మా సెల్యూట్ ...

- పేటలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ.
- పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలు వెల్లువిరిసిన దేశభక్తి.



**నరసన్నపేట, మే 18, మేజర్‌న్యూస్:** భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయని, పహల్గామ్ ఘటనకు ఆపరేషన్ సింధూరం ద్వారా గట్టి బదులిచ్చాయని, భారత త్రివిధ దళాల సైనికులకు జయహెూ అంటూ తిరంగా ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. నరసన్నపేట ప్రభుత్వ కళాశాల మైదానం నుంచి పల్లిపేట రోడ్డు జంక్షన్ వరకు భారీ తిరంగా ర్యాలీ జయహెూ నినాదాలతో కొనసాగింది. కళాశాల కూడలి వద్ద మానహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ తో భారత్ దీటైన సమాధానాన్ని, సందేశాన్ని ప్రపంచానికి అందించిందన్నారు. త్రివిధ దళాలు చేపట్టిన సింధూర్ ఆపరేషన్ విజయోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మూడు రోజుల పాటు అన్ని ప్రాంతాల్లోనూ తిరంగా యాత్రా చేపడుతున్నట్లు అన్నారు. మన భద్రతా దళాలు దేశానికి గర్వకారణమని, సైనికుల ధైర్య సాహసాలు త్యాగాలు అమోఘమని కొనియాడారు. పహల్గాంలో అమాయక పౌరులను హతమార్చిన, ఉగ్రవాద మూకలను తుద ముట్టించి, భారత సార్వభౌమత్వాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులను అభినందించారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీకి, త్రివిధ దళాల అధిపతుల కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహిళల నుదుటి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ తో బలమైన బదులిచ్చామని పేర్కొన్నారు. శత్రు స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన సైనికుల సాహసాన్ని చూసి దేశమంతా గర్విస్తోందన్నారు. సరిహద్దుల్లో కంటికి రెప్పలా కాపలా కాస్తూ, వాళ్ల ప్రాణాలు పణంగా పెట్టి మనల్ని, మన దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు సెల్యూట్ చెప్పారు. సైనికుల ధైర్య సాహసాలకు ప్రతి ఒక్క భారతీయులు మద్దతు తెలపాలన్నారు. దేశ భద్రత సమగ్రతకోసం మనమంతా ఏకతాటిపై నవడవాలని, దేశం కోసం ప్రణాలిచ్చిన మురళీ నాయక్ స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. సైనికులు వీరగాథలను ప్రతిబింబించే పాటలు, నృత్యగీతాలను ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ లో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులు అర్పించారు. భారీ త్రివర్ణ పతకాలతో జయహెూ నినాదాలతో, భారత్ మాతాకు జై, వందేమాతరం అంటూ ముందుకు సాగారు. కూటమి నాయకులు , మాజీ సైనికులు, వైఎంసిఏ క్రీడా సంఘాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ చిన్నారులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలు,యువత నాలుగు మండలాల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధికారుల సహకారంతో చెరువంతా ఆక్రమణ..!



**నరసన్నపేట, మే 18, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువు నారాయణ అర్పణం అవుతుంది. స్థానిక ఎంఎల్ఆర్ కళాశాల రోడ్డు వైపు చెరువు గర్భంలోకి విపరీత ఆక్రమణల కొనసాగుతున్నాయి. కారు స్టాండ్ కు, ఆటో స్టాండ్ కు, చెరువు గర్భాన్ని కేటాయించిన నాయకులు, అధికారుల సహకారంతో మరింత లోపలి భాగం వరకు ఆక్రమించుకుంటూ చెరువును కప్పివేస్తూ, ఎత్తుచేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రకృతి పరిరక్షణ, భూగర్భ జలాల మెరుగుదలకు, వర్షం నీటి నిల్వకు, జంతువులకు పక్షులకు జీవజలాన్ని అందించే చెరువులను కొందరి స్వార్థం వల్ల భవిష్యత్ తరాలు భారీ నష్టం. విచక్షణ రహిత కేటాయింపులు వల్ల ప్రకృతి ప్రకోపానికి ప్రజలందరూ గురికాక తప్పదు. ప్రభుత్వ ఆస్తులను, చెరువులను పరిరక్షించవలసిన అధికారులు వాటిని ఇతరులు ఆక్రమించుకుంటూ ఉంటే సహకరించడం నేటి దౌర్భాగ్యం. పంచాయితీ, రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకు కొంత సహకారం అందిస్తూ చెరువులను కనుమరుగు చేస్తున్నారు. కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలలో విశాలమైన నరసన్న చెరువు భాగం నేడు చిన్నబట్టిలా మిగిలిపోయింది. మరో ఒకటి రెండేళ్లకు పూర్తిగా చెరువు కనుమరుగవుతుంది.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి

**శ్రీకాకుళం, మే 18, మేజర్‌న్యూస్**: నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురిం చి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు,పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సైనికుల లాంచనాలతో జవాన్ అంత్యక్రియలు



**ఆమదాలవలస, మే 18, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోగల ఆరో వార్డు టి.మన్నయ్యపేట గ్రామానికి చెందిన గొద్దు మోహన్ రావు(46) బిఎస్ఎఫ్ జవాన్ అంత్యక్రియలు ఆదివారం సైనిక లాంఛనాలతో నిర్వహించారు. ఢిల్లీలోని బిఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తుండగా శుక్రవారం మోహనరావు గుండెపోటుకు గురై మృతి చెందారు. శనివారం ఉదయం ఢిల్లీలోని ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బిఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ వద్ద బిఎస్ఎఫ్ అధికారులు మోహన్ రావు భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆదివారం వేకువ జామున ఐదు గంటలకు ఢిల్లీ నుంచి ఫ్లైట్లో విశాఖ విమానాశ్రయానికి మోహనరావు భౌతికయం చేరుకుంది. అక్కడ సంబంధిత బిఎస్ఎఫ్ అధికారులు కూడా నివాళులర్పించారు. అనంతరం బిఎస్ఎఫ్ వాహనంలో మోహన్ రావు భౌతికకాయాన్ని స్వగ్రామానికి తరలించారు. శ్రీకాకుళం సమీపంలోని కొత్త రోడ్ నుంచి మన్నయ్యపేట వరకు యువకులు జాతీయ జెండాలను పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఇంటికి చేరుకున్న మోహనరావు పార్థివ దేహాన్ని చూసి భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు విలపించారు. అనంతరం భారీ ర్యాలీగా గ్రామంలోని స్మశాన వాటికకు తరలించారు. అక్కడ బిఎస్ఎఫ్ జవాన్లు మోహన్ రావు పార్థివదేహం వద్ద త్రివర్ణ పతకాన్ని ఉంచారు. మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి వందనం సమర్పించారు. ఈ అంత్యక్రియల్లో ఆరో వార్డు, ఏడవ వార్డు చెందిన యువకులు, గ్రామస్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలలో జిల్లా బృందం



**నరసన్నపేట, మే 18, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరుగుతున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలలో భాగంగా ప్రతినిధుల సభకు హాజరైన కేరళ కమ్యూనిస్టు పార్టీ ఎంపీ సంతోష్ కుమార్ , కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ తో ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రతినిధుల బృందం.

## మినీ మహానాడుకు అధిక సంఖ్యలో తరలి రావాలి: మధు



**గరుగుబిల్లి, మే 18, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించ నున్న కురుపాం నియోజకవర్గం మినీ మహానాడుకు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ%శీ% మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు వెల్లడించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామం లో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మినీ మహానాడు కార్యక్రమంలో నాయకులు కార్య కర్తలు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సభ్యత్వ ఐడెంటి కార్డులతో హాజరు కావాలని మధుసూదనరావు పేర్కొ న్నారు. మినీ మహానాడు సందర్భం గా భోజన సౌకర్యమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈమేరకు మినీ మహానాడు విజయవంతం చేసేందుకు మండలం నుంచి నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మధుసూదన రావు కోరారు.

## రాజ్యాధికారమే కలేకూరి లక్ష్యం



**విజయనగరం టౌన్, మే 18, మేజర్ న్యూస్:** ఎవరికి తలవంచని నేటి తరం హీరో కలేకూరి ప్రసాద్ అని బహుజన నేతలు తమిరెడ్డి శివ శంకర్,గంటాన అప్పారావు, పి.ప్రభాకర రావు పిలుపు నిచ్చారు. విజయనగరం జిల్లా కేంద్రంలో జి.ఎస్.ఆర్ హొటల్ లో కలేకూరి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆదాడ మోహన్ రావు అధ్యక్షత జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కాన్షీరాం ఆశయ సాధన కోసం బహుజన రాజ్యాం కోసం కలేకూరి ప్రసాద్ పనిచేశారని కొనియాడారు. వక్తగా, రచయితగా, అనువాదకుడిగా, ఉద్యమకారుడిగా అనేక పాత్రలు కలేకూరి పోసించాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో డా.కంఠ వేణు,మిరియాల కృష్ణారావు, బొత్స బుద్ధుడు, చల్లా రామారావు, పి.చిట్టియ్య, ఆతవ ఉదయ భాస్కర్, కె.గణపతి తదితరులు పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో బహుజ కళామండలి సభ్యులు కె.సత్య, జి.సూర్యనారాయణ, కె.అప్పారావు తదితరులు పాల్గోన్నారు.

## గిరి "వెలుగు "లేనట్టేనా?

**గుమ్మలక్ష్మీపురం, మే 18, మేజర్ న్యూస్:** ఇకపై ఐ టీ డి ఏ ఆధ్వర్యంలో ఐ టీ డి ఏ, పి ఓ పరిధిలో గిరిజన ఉప ప్రణాళిక మండలాల్లో గిరి మహిళకు ఉపయుక్తంగా ఉండి స్వయం అభివృద్ధి కీ స్వయం సహాయక గిరిజన మహిళా సంఘాల అభ్యున్నతి కోసం పనిచేసే నేరుగా గిరిజన మహిళా సంఘాలకు ఎంతగానో ఉపయోగ పడే గిరివెలుగు (టీ ఎం పి యు )ను పూర్తి గా డి ఆర్ డి ఓ లో పూర్తి గా విలీనం చేయడం తో ఇకపై ఐ టీ డి ఏ లో "వెలుగు "విభాగం ఉండని పరిస్థితి తేవడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈ ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.

# మహిళలకు సంఘాలకు కోరినంత రుణాలు

- మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ
- మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక స్వావలంబన దిశగా చర్యలు
- జీవనోపాదుల కార్యక్రమం ద్వారా రుణాలు మంజూరుకు సర్వే
- ఇప్పటికే వెలుగు ఆధ్వర్యంలో సర్వే పూర్తి చేసిన ఎన్యుమరేటర్‌లు





**గరుగుబిల్లి, మే 17, మేజర్ న్యూస్:** వెలుగు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయడంతో పాటు తీసుకున్న రుణాలు ద్వారా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)జీవనోపాదుల కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో మహిళా సంఘాల సభ్యులకు రుణాలు మంజూరుకు సంబంధించి గ్రామ పంచాయతీల పరిధిలోని వెలుగు వివోఏలతో పాటు, ఈకార్యక్రమం అమలుకు ప్రత్యేకంగా నియమించిన ఎన్యుమరేటర్ లకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేశారు. జీవనోపాదుల కార్యక్రమము ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఎంత మేర రుణాలు కావాలో, తదితర అంశాల పై సేకరించిన వివరాలను వార్షిక ఆర్థిక జీవనోపాదుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో పొందుపరిచారు. గ్రామాల్లో మహిళా సంఘాలు వారీగా రుణాలు కావలసిన వారి జాబితాలను వివోఏలు, ఎన్యుమరేటర్లు,సిద్ధం చేశారు. యాప్ లో పొందుపరిచిన వివరాలను ప్రామాణికంగా రుణ ప్రణాళికలు తయారు చేశారు. సరియైన జీవనోపాదులపై పెట్టుబడులు పెట్టడం ద్వారా మహిళా సంఘాల సభ్యుల ఆదాయము మరింత పెరిగే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యముతో సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటు నిమిత్తం జీవనోపాదుల కార్యక్రమమును అమలు చేస్తున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి నిమిత్తం జీవనోపాదుల కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున రుణాలు మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు. గరుగుబిల్లి మండలానికి సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పార్వతీపురం మన్యం జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి సూచనలు, సలహాలు మేరకు 540 మహిళా సంఘాలకు సంబంధించి 18 కోట్ల 76 లక్షల రూపాయలు మేర రుణాలు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నా మన్నారు. ఈ రుణాలను స్త్రీ నిధి ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నా రు. జీవనోపాదుల పెంపుదల లక్ష్యం గా 645 సంఘాలకు బ్యాంకు లింకేజ్ కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ ఉన్నతి ద్వారా దాదాపు 27 కోట్ల 13 లక్షల రూపాయలు మేర రుణాలు అంద జేసేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ఏ పి ఎం అప్పలనాయుడు తెలిపారు. అదే విధంగా మహిళా సంఘాలకు అందజేస్తున్న రుణాలకు సంబంధించి నిర్దేశించిన సమయంలోగా తిరిగి చెల్లించేలా అవసరమైన చర్యలు చేపడుతున్నా మన్నారు.

## తిరంగా యాత్రలో ఎమ్మెల్యే పంచకర్ల



**విశాఖపట్నం, మే 18, మేజర్ న్యూస్:** ఆదివారం సాయంత్రం బీచ్ రోడ్‌లో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న త్రివిధ దళాల సైనికులకు సంఫీుభావంగా అమరులైన సైనిక సోదరులకు నివాళులర్పించే కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం పార్క్ హొటల్ జంక్షన్ నుండి ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ వరకు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయ తిరంగా జండా యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు వీరితోపాటు పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్ డి ఏ మహా కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు పెద్ద సంఖ్యలో ఈ యొక్క తిరంగా యాత్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'తిరంగా యాత్ర'లో మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 18, మేజర్ న్యూస్:** ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన నేపథ్యంలో త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ కు సంఫీుభావంగా విశాఖలో నిర్వహిస్తున్న తిరంగా యాత్ర కు తన సంఫీుభావం తెలుపుతూ విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆదివారం ఆయన విశాఖ నగరంలో బీచ్ రోడ్డు పార్క్ హొటల్ నుండి కాళీమాత ఆలయం వరకు తిరంగ యాత్రలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవాస వర్మ , బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గారు, ఈస్ట్ ఎమ్మెల్యే లివెలగపూడి రామకృష్ణ బాబు , మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహ రావు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జి , వి ఎం ఆర్ డి ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ , బీజేపీ అధ్యక్షుడు పరశురామ రాజు లతో కలిసి త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ కు సంఫీుభావం తెలుపుతూ , మన దేశ రక్షణ కు భారత సైనికుల నిరంతర కృషి, శ్రమ, త్యాగం, పట్టుదల పట్టుకొమ్మలని తెలుపుతూ తిరంగా యాత్రలో మేయర్ పాల్గొన్నారు .

# రాజీనామా చేసి మాట్లాడండి: మన్మధరావు



**పాలకొండ, మే 18, మేజర్ న్యూస్:** పాలకొండ, పట్టణంలో ఇటీవల కాలంలో వైసీపీ నుంచి కొంత మంది కూటమి పార్టీలోకి చేరిన వారు పార్టీకి, పదవులకు రాజీనామా చేసి మాట్లాడాలని వైసీపీ పాలకొండ పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు హితువు పలికారు. ఆదివారం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ స్వగృహంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు వెలమల మన్మధరావు మాట్లాడుతూ నగర పంచాయతీలో 2వ వార్డు కౌన్సిలరు ఆకుల మల్లేశ్వరి, 4వ వార్డు కౌన్సిలరు గంగునాయుడు, 10వ వార్డు కౌన్సిలరు కొంచాడ సరోజని, ప్రతినిధి అరుణకుమార్‌లు ఇటీవల కూటమి పార్టీలో చేరి... అభివృద్ధి కోసం డంకాలు కొట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 2వ వార్డు కౌన్సిలరు మల్లేశ్వరికి రూ.33 లక్షలు, అలాగే 4వ వార్డులోనూ 1.02కోట్లు, 10వ వార్డుతోపాటు, కౌన్సిలరు ప్రతినిధి కాంట్రాక్టు అరుణకుమార్‌కు భారీ స్థాయిలో వైసీపీ ప్రభుత్వ హయంలోనే నిధులు వెచ్చించామన్నారు. ఈ విషయాన్ని వాళ్లు మరిచిపోయారా.. అని ప్రశ్నించారు. తక్షణమే పార్టీకి, పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొంత మంది వ్యక్తులు అవుట్ సోర్సింగ్ పోస్టులకు బేరం పెట్టేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం ఎటువంటి అర్హత పరిశీలన చేయకుండా, పాలకవర్గ సభ్యుల ఆమోదం ఉందని చెప్పి నమ్మించి పోస్టు వేయాలని చూడటం దారుణమన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి సమగ్ర విచారణను కోరుతామన్నారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ పల్లా ప్రతాప్ మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ పోస్టు విషయంలో పాలకవర్గానికి ఎటువంటి సంబంధం లేదని వివరించారు.

వైస్ చైర్మన్ హనుమంతురావు, కౌన్సిలరు దుప్పాడ పాపినాయుడులు మాట్లాడుతూ నగర పంచాయతీ సమావేశానికి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు ఆహ్వానించాల్సిన అంశంపై ఇప్పటికే శాసన మండలి చైర్మన్‌కు తెలియజేశామన్నారు. అతి త్వరలోనే నిర్ణయం వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.వైస్ ఎంపీపీ కణపాక సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఎంపీపీ బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్‌లు మరికొంత వైసీపీ బి.పాం మీద, మా అధినేత జగన్మోహన్ రెడ్డి ఛరిష్మాతో గెలిచారని, వాళ్లు అభివృద్ధి కోసం మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. వాళ్ల ప్రాదేశిక సభ్యత్వం, గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వ హయంలోనే వెచ్చించిన నిధులు ద్వారానే అభివృద్ధి జరిగిందని, ఈ నిజాన్ని ప్రజలకు తెలియజేయాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో నిరాదరణకు గురవుతారన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు కోట ఆజయ్ కుమార్, కౌన్సిలర్లు కడగల రమణ, బాబి,భాసూరు కాంతారావు, దుప్పాడ పాపినాయుడు, తూముల లక్ష్మణ,భాను, చిన్ని, వైసీపీ సీనియర్ నాయకులు బంకి లక్ష్మణ మూర్తి, తదితరులున్నారు.

### స్పెషల్ డ్రైవ్ పనులు చేపట్టేలా

# చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే మాధవికి జనసేన నాయకుల వినతి



**నెల్లిమర్ల, మే 18, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పట్టణంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు పూర్తిస్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి నగర పంచాయతీ జనసేన పార్టీ నాయకులు విన్నవించారు. ఈ మేరకు నాయకులు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని తదితరులు ముంజేరులోని కార్యాలయంలో ఎమ్మెల్యేను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలను కమిషనర్ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యేకు నాయకులు చెప్పారు. దానిలో భాగంగా ప్రధాన రహదారిలోని మురుగునీటి కాలువల్లో పూడికలు తొలగించే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అయితే సదరు పనులను టీడీపీ, వైసీపీ నాయకులు అడ్డగించారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పూడికలు తొలగించకపోతే రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కమిషనర్ కు ఫోన్ చేశారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పట్టణ నాయకులు సిరిగుడి వాసు, సారిపల్లి శంకర్, జ్యోతికుమార్, డొప్ప హరీష్, పాలిశెట్టి నాగరాజు, బాసిన ప్రసాద్, మీసాల గోవింద్, జోగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అనర్హులకు పట్టాల పట్ల అర్హుల ఆందోళన



**రామభద్రపురం, మే18, మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరిట లే అవుట్ ని మంజూరీ చేయడం,అక్కడ పట్టాలివ్వడం తెలిసిందే.అయితే స్థానిక రెవిన్యూ శాఖ సిబ్బంది అప్పటి వైకాపా నాయకులు,కొందరు పత్రికా విలేఖరులతో కలిసి డబ్బులు వసూలు చేసి సుమారు 150మందికి పట్టాలు మంజూరు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సభ్యులు, యమ్పీటీసి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అప్పటి శాషనసభ సభ్యుడు సూచనలతో కొందరికి ఇస్తే చాలా మంది అనర్హులకు ముఖ్యంగా అప్పటికే రెండేసి ఇంటి బిల్లులు అయినవారికి,కార్లు,బంగళాలో వంటి ఇల్లు ఉన్నవారికి ఇచ్చారని దీనివలన పేదలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తున్నారు.ఒకే కుటుంబానికి చెందిన అనర్హులు సుమారు ఆరుగురికి పట్టాలు మంజూరు చేయడం, స్థానికులు కాని వారికి కూడా కొందరికి అక్కడ పట్టాలు మంజూరు చేసారని తెలుస్తోంది.మరింత విశేషమేమిటంటే స్థానిక జనసేన నాయకుడునని చెప్పుకునే మహంతి ధనంజయ అనే వ్యక్తికి సొంత ఇల్లు ఉండగా అప్పటికే ప్రభుత్వ పథకం పొంది యుండగా తన భార్య రమాకుమారి పేరిట,మరొక అనర్హురాలైన పూడి స్వర్ణ పేరిట రెండు పట్టాలను అందరికీ ఇచ్చిన దగ్గర కాకుండా జాతీయ రహదారి పక్కనే అత్యంత విలువైన స్థలాన్ని కేటాయించడం వెనుక మతలబు ఏమిటో రెవిన్యూ అధికారులకే తెలియాలని అనుకుంటున్నారు.అయితే ఇప్పుడు ఆయన ఆ రెండు పట్టాలను వర్షిణి ఐస్ క్రీం యజమానికి 14లక్షల రూపాయలకు అమ్మేసాడని ఆరోపిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పట్టాలను స్వాదీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ స్థానిక జనసైనికులు కొందరు ఉప ముఖ్యమంత్రికి,అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.ఇదే మండలంలో స్థానిక విలేఖర్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వ స్థలం లేదని చెపుతూ డబ్బులు ఇచ్చిన వారికి పట్టాలివ్వడం, స్థలాలు కేటాయించడం జరిగిందని,స్థానికంగా అనర్హులకు మంజూరు చేసిన పట్టాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ



**లక్కవరపుకోట, మే 18, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండలం కల్లేపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మించబడుతున్న నూతన కమ్యూనిటీ హాల్ కి ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆదివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోకాడ ముసలి నాయుడు , మండల యువజన నాయకులు తూర్పాటి అప్పలరాజు , నక్క కృష్ణ , మరియు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మ హత్య.!



**మెరకముడిదాం మే 18 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలం గదబవలస గ్రామానికి చెందిన ఆరంగి అప్పలనాయుడు తండ్రి కునుకు నాయుడు, 42 సంవత్సరాలు,తూర్పు కాపు వ్యక్తిగత కుటుంబ కలహాల వల్ల మద్యానికి బానిస ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇంట్లో గల ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడమైనదని బుదరాయ వలస ఎస్సై లోకేష్ కుమార్ తెలిపారు. దీనిపై ఎస్సై జె.లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బంది తో పాటు గదబవలస గ్రామ సంఘటనా స్థలానికి చేరుకొని ఉరి వేసుకున్న వ్యక్తి యొక్క మృతదేహాన్ని పరీక్షించి కేసును నమోదు చేశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి హాస్పిటల్ కు తరలించడం జరిగిందని ఎస్సై.లోకేష్ కుమార్ తెలియ జేశారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నెల్లిమర్ల, మే 18, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని మొయిద నారాయణపట్నం చంపావతి వంతెన సమీపంలో గంజాయి సేవిస్తున్న ఓ వ్యక్తిని నెల్లిమర్ల పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. వంతెన సమీపంలో గంజాయి సేవిస్తున్నారని పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై గణేష్ తన సిబ్బంది, వీఆర్వో వెంకటలక్ష్మితో కలిసి దాడి చేశారు. దాడిలో నగర పంచాయతీ పరిధి జరజాపుపేటకు చెందిన యశ్వంత్ అనే వ్యక్తి గంజాయి సేవిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఆయనను అరెస్టు చేసి, 100 గ్రాముల గంజాయి, కాల్చడానికి వినియోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. తాను రాయగడ నుంచి గంజాయి తీసుకొస్తానని, గత ఏడేళ్లుగా సేవిస్తున్నానని నిందితుడు పోలీసులకు చెప్పాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా గంజాయి సేవించినా, విక్రయించినా 912110944 నంబరుకు కాల్ చేసి, తనకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో రక్త పరీక్షల స్క్రీనింగ్



**పార్వతీపురం, మే 18, మేజర్ న్యూస్:** : జిల్లాలో మలేరియాను నియంత్రించాలని జిల్లా యం త్రాంగం ఆలోచిస్తోంది. మే 1వ తేదీ నుండి జిల్లాలో ఇండోర్ స్ప్రేయింగ్ ప్రారంభించడం జరి గింది. ఇది జూన్ 15 వరకు కొన సాగుతుంది. జూన్, జూలై, ఆగస్టు నెలలు జిల్లాలో మలేరియా వ్యాప్తికి కీలకమైన నెలలుగా భావిస్తూ జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. 248 గ్రామాలను మలేరియా తీవ్రత గల గ్రామాలుగా మలేరియా అధికారులు గుర్తించారు. ఈ గ్రామాల్లో దాదాపు 50 వేల జనాభా ఉండగలదని అంచనా. మలేరియాను నియంత్రించడానికి ఐ ఆర్ ఎస్ తో పాటు, ఏ వ్యక్తిలోనైనా పరాన్నజీవి ఉంటే వాటిని కూడా నిర్మూలించడం ద్వారా వ్యాప్తి తగ్గించుటకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని యోచిస్తున్నారు. ఏ వ్యక్తిలోనైనా పరాన్నజీవి ఉంటే గుర్తించడానికి రక్త పరీక్ష పరీక్షలు నిర్వహించాలని ప్రణాళిక తయారు చేశారు. తద్వారా మలేరియా వ్యాప్తిని పూర్తిగా నివారించవచ్చని భావిస్తున్నారు. మలేరియాను నియంత్రించడానికి ఖచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మలేరియా కారణంగా ఎటువంటి మరణం సంభవించకూడదని ఆయన స్పష్టం చెప్పారు. వర్షాకాలం ముందతాగునీటి వనరులను క్లోరినేట్ చేయడం, ఆయిల్ బాల్స్ తయారీ మొదలైన వాటిని సిద్ధం చేసి పరి స్థితిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. “గిరి చైతన్యం” అనే డిజిటల్ క్షేత్ర స్థాయి ప్రచార వాహనం తయారు చేయిస్తున్నామని, త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మలేరియాపై ప్రజలలో అవగాహన కల్పించడమే కాకుండా బహుళ కార్యకలాపాలకు దీనిని ఉపయోగిస్తున్నామని ఆయన అన్నారు. దోమల లార్వాలను నియంత్రించడానికి గంబూసియా చేపలు నీటి వనరుల్లోకి విడుదల చేస్తున్నామని, దోమల నియంత్రణ కార్యకలాపాలను పిచికారీ చేయడానికి లేదా విడుదల చేయడానికి డ్రోన్ సేవలను ఉపయోగిస్తామని ఆయన అన్నారు.

## గుమ్మలక్ష్మీ పురంలో అంగరంగ వైభవంగా వ్యాపారమ్మ తల్లి మహోత్సవాలకు వేషాలు



**గుమ్మలక్ష్మీపురం, మే 18, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీ పురంలో ఈనెల 12వ తారీకు నుంచి నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ వ్యాపారమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు వేపారమ్మ తల్లి ఉత్సవాల సంబరాలకు గ్రామం నుండి పలువురు ఔత్సాహకులు వేషాలను వేసుకొని ప్రదర్శిస్తున్నారు. చిన్నారుల నుండి పెద్దల వరకు కూడా చాలా ప్రత్యేకంగా వేషాలను వేసుకొని గ్రామం నలువైపులా వేషాలను ప్రదర్శిస్తూ చూపరులను ఆకట్టుకుంటున్నారు. రోజుకు కనీసం 50 నుండి 100 మంది వరకు యువకులు వేశా షాలను వేసుకొని గ్రామంలో తిరుగుతూ పలువులను ఆకట్టుకుంటున్నారు. ఈ మేరకు యువథీయువకులకు సినీ పక్కిలో వేషాలు కట్టడంలో పార్వతీపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ బొమ్మిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐదుగురు కళాకారులు వచ్చే యువకులకు వ్యాసాలను వేస్తున్నారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం గ్రామమంతా గత నాలుగు రోజుల నుండి సందడిగా ఆనందంగా ఉంది.

## మినీ మహానాడు కోసం స్థల పరిశీలన చేసిన ప్రభుత్వ విప్



**గుమ్మలక్ష్మీపురం, మే 18 , మేజర్ న్యూస్:** మంగళవారం జరగబోయే నియోజకవర్గస్థాయి మినీ మహానాడు కార్యక్రమానికి సంబంధించి గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గరలో ఉన్న స్థలాన్ని ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆదివారం పరిశీలించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, నాయకులు కోలా రంజిత్ కుమార్, దాసరి రామారావు నాయుడు ఉన్నారు.

## విద్యార్థులకు ఆటలు పోటీలు



**గరుగుబిల్లి, మే 18, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా ఆది వారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటు న్నారని పేర్కొ న్నారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంధా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.





# ఆడారు గెడ్డ రిజర్వాయర్ నిర్మాణానికి పూర్తికి ప్రణాళిక సిద్ధం

### ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర





**పార్వతీపురం, మే 18, సూర్య మేజర్ న్యూస్ :** ఆడారు గెడ్డ రిజర్వాయర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు,గత 30 ఏళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని, ప్రతి టిడిపి కార్యకర్త కాలర్ ఎగరేసుకొని ఉండాలని, ఎవరికి భయపడొద్దని, మన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం రాయల్ కన్వెన్షన్ లో పార్వతిపురం నియోజకవర్గ మహానాడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని నా తెలుగు తమ్ముని టచ్ చేయాలంటే ముందు నన్ను టచ్ చేయాలని అన్నారు. మీకోసం ఎంతటి విపత్తు ఎదురైనా నేను కలబడి నిలబడి పోరాడుతానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మ అభిమానాన్ని ఒక స్థాయికి తీసుకొచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టారని, ముఖ్యమంత్రి అడుగుజాడల్లో మన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు నడుచుకుంటూ పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత కల్పిస్తూ వివిధ రంగాల్లో వివిధ కేటగిరీల్లో పదవులు, నామినేటెడ్ స్థానాలు కల్పించడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. అయితే ప్రతి కార్యకర్త నాయకులు పార్టీ నిబంధ నలకు అనుగుణంగా పనిచేయాలని అప్పుడే మనం మరెన్నో విజయాలు సాధించగలమని అన్నారు. ఇదిలా ఉండగా పార్వతీపురం పట్టణానికి సంబంధించిన పరు సంవత్సర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని అన్నారు. ఇందులో ముఖ్యం గా పార్వతిపురం పట్టణ శివారులో గల డంపింగ్ యార్డ్ తరలింపునకు తగిన చర్యలు చేపట్టడం జరుగు తుందని ఇది ఎంతో సంతోషకరం విషయం అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయం ఇలా పలు జిల్లా కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక ప్రణాళిక సిద్ధం చేసారని, త్వరలోనే ఆయన పర్యటన చేసి వీటిని నిర్మాణాలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. అలాగే అడరుగడ్డ రిజర్వాయర్ పూర్తికి కూడా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు వరహాల గడ్డ రిజర్వాయర్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు ఇస్తే సరిపోతుందన్న ఉద్దేశంతో తగిన ప్రణాళికలు కూడా తయారు చేసి ఇరిగేషన్ శాఖకు పంపించడం జరిగిందని, ఇవన్నీ త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా సీతానగరం మండలం లచ్చయ్యపేట సుగర్ ఫ్యాక్టరీని మూత పడటానికి ప్రధాన కారణం వైసిపి ప్రభుత్వం అని మీ అందరికీ తెలుసు అన్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టి ఫ్యాక్టరీ మూత పడటానికి ప్రధాన కారణం జిల్లా జడ్పీ చైర్మన్ చిన్న శీను, మాజీ ఎమ్మెల్యే, కబ్జాల రాయుడు అలజంగి జోగారావు అని అందరికీ తెలుసు అన్నారు. రైతులను మోసం చేసే ఏ ఒక్కరిని ఉపేక్షించేది లేదని, త్వరలోనే వారికి మరింత బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి సముజిత స్థానాలు కల్పించడం జరుగుతుందని మీ అందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎవరు దిగులు చందొద్దని పార్టీని మరింత బలోపేతం చేయడానికి మనమంతా సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్వతీపురం వివిధ నాటక రంగాల కళాకారులకు సన్మానించి తగిన నగదు ప్రోత్సాహక బహుమతులను అందించారు. అబ్జర్వ్ పైడి రాజు, మండల,పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి, మే 18, మేజర్‌న్యూస్:** మహిళల ఆర్థిక స్వావలంబన మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లి. మరియు ఈడబ్ల్యుఎస్ సహకారంతో అనకాపల్లి మండలం సిహెచ్ ఎన్ అగ్రహారం, మరియు అనకాపల్లి పట్టణం కోట్నివీధి సచివాలయం భవనంల లో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు స్వయం ఉపాధి పెంపొందించాలని లక్ష్యంతో మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా కేంద్రంలు ప్రారంభించడం అవుతుందని అన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం వీరికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం అవుతుందని తెలియజేశారు. కుట్టు శిక్షణ పూర్తయిన తర్వాత స్వయం ఉపాధి పొందడం ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంబన పొందుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఎన్ అగ్రహారం, అనకాపల్లి కోట్ని వీధి కూటమి నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## కొత్తూరులో లీగల్ మెట్రోలజీ విస్తృత తనిఖీలు

### - నకిలీ తూనిక యంత్రాలు స్వాధీనం.



**అనకాపల్లి, మే 18, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో లీగల్ మెట్రోలజీ ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి, 17 నకిలీ తూకపు యంత్రాలు స్వాధీనం చేసుకుని షాపులపై కేసులు నమోదు చేశారు. స్థానిక శారద నగర్, కొత్తూరులో ఆదివారం లీగల్ మెట్రోలజీ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు.ది నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్, జిల్లా చైర్మన్ డా. హేమంత్ చరపాక ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలను అనకాపల్లి అసిస్టెంట్ కంట్రోలర్ బి. రామచంద్రయ్య, గాజువాక ఇన్స్పెక్టర్ ఉమసుందరి సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 17 నకిలీ తూకపు యంత్రాలను స్వాధీనం చేసుకొని సంబంధిత షాపులపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ తూకపు యంత్రాలు వినియోగించిన వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి తూకపు యంత్రానికి లీగల్ మెట్రోలజీ శాఖ అధికార సీల్ ఉండటం తప్పనిసరి అని తెలిపారు.

## రామ్కీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### : సిఐటియు నాయకులు గనిశెట్టి డిమాండ్

**పరవాడ, మే 18, మేజర్‌న్యూస్:** పరవాడ నుండి భరణికం రహదారిలో మొల్లేడుగెడ్డ లో వ్యర్థ రసాయనిక జలాలను అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేసిన రాంకీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం యాజమాన్యం సాయంత్రం సమయంలో వర్షం పడుతుందనే ఉద్దేశంతో ఎవరికి కంట పడకుండా అక్రమంగా వ్యర్థ రసాయన జలాలను మొల్లేటిగెడ్డ లోకి విడుదల చేశారని గడ్డలో వ్యర్ధ జలాలను చూసిన వెంటనే వెంటనే గని శెట్టి పరవాడ తాసిల్దార్ కి ఫోన్ లో ఫిర్యాదు చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్ కి విషయమై ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు. యాజమాన్యంపై పోలీస్ రెవెన్యూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రాంకీ యాజమాన్యానికి తొత్తులుగా నిబంధనలకు విరుద్ధంగా సక్రమంగా విధి నిర్వహణ చేయకపోవడం వల్ల రాంకీ యాజమాన్యానికి అడుగులకు మడుగులు ఎత్తడం వలన ఈ పరిస్థితి ఏర్పడుతుందని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న రాంకీ యాజమాన్యంపై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా పోరాటాన్ని నిర్వహిస్తామని గని శెట్టి హెచ్చరించారు

## ఆత్మీయ కలయిక.. ఆనందాల వేడుక



**అచ్యుతాపురం, మే 18, మేజర్‌న్యూస్:** వాళ్లంతా 21 ఏళ్ల క్రితం ఎం. జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయారు. 1999-2004 వరుకు చదివిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం పాఠశాలలో ఆదివారం సందడిగా సాగింది.. ఇటీవల మృతి చెందిన సహచర మిత్రుడు వర్మ, శివ, నాగరాజు, శ్రీనమ్మ లకు నివాళులర్పించారు. తొలుత స్కూల్ ఆవరణలో గల సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పించి తమ ఉన్నతికి బాటలు వేసిన అప్పటి గురువులు శ్రీనివాసరావు మాస్టారు,నరసింహ రాజు, లక్ష్మి నారాయణ, సత్తిబాబు మాస్టారలను వెండి షిల్డ్,శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆనందంగా పలకరించు కున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి అందమైన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు.ఈకార్యక్రమంలో కృష్ణ వేణి, కాంతి, చిట్టి, లక్ష్మి, అరుణ, వేణు, చిరంజీవి, శ్రీను, నాగేష్, రమేష్, కాసు,లక్ష్మణ, నూకేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్‌లో తాగడం నిషేధం!

### - గదిలో మద్యం సేవిస్తూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన




**అచ్యుతాపురం, మే 18, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం కరెంట్ ఆఫీస్ ఎదురు వైన్ షాప్ కేవలం బాటిల్ అమ్మడానికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, ఇటువంటి పర్మిషన్ రూమ్ తీసుకోకుండా అక్కడే ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి మద్యం సేవించడం తీవ్ర ఆందోళనకు కారణమైంది.పట్టించుకోని సంబంధిత అధికారులునిబంధనల ప్రకారం, ప్రభుత్వ షాపు వద్ద మద్యం తాగడం పూర్తిగా నిషేధం. అయినా గదిని ఉపయోగించి మద్యం సేవలను సాగిస్తున్నారు. ఈ అక్రమ చర్యల వల్ల పక్కనున్న నివాస ప్రాంతాల్లో గందరగోళం, శబ్దకళవరం పెరిగింది. స్థానికులు, మహిళలు, పిల్లల భద్రత విషయంలో తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, సంబంధిత పోలీసు అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. "నిబంధనలు ఉల్లంఘిస్తే కూడా, పోలీసులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రజలు తక్షణమే ఈ షాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ గదిని శాశ్వతంగా మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా స్థానిక భద్రతకు భంగం కలిగించకుండా అధికారులు తగిన శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు కర్చీఫ్ పోటీలు



**డుంబ్రిగుడ, మే 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరం భాగంలో ఆదివారం గ్రంథాలయ అధికారిని శెట్టి.సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు కర్చీఫ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని గ్రంథాలయ శాఖ అధికారిని సునీత తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 28వ శ్రీ సత్య సాయి ప్రేమవాహని రాధయాత్ర విజయవంతం చేయండి



**అచ్చుతాపురం, మే 18, మేజర్‌న్యూస్:** ఆదివారం శ్రీ సత్యసాయి బాబా వారి అవతార శతజయంతి వేడుకలు సందర్భంగా, శ్రీ స్వామివారి దివ్య ప్రేమ ను దేశవ్యాప్తంగా వ్యాప్తిచెందేలా చేపట్టిన పవిత్ర ప్రేమప్రవాహిని 'రథయాత్ర - శ్రీ సత్యసాయి ప్రేమప్రవాహిని 'రథయాత్ర ను అనకాపల్లి జిల్లా శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలలో కీలక ఘట్టంగా నిలవబోతున్న ప్రేమప్రవాహిని" అనే రథయాత్ర ను నామంతో భారత్ దేశమంతటా నిర్వహించబడుతోంది. భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమవాహిని రథయాత్ర, బుధవారం 28 -05-2025 న జోనూ 1 లో ఉదయం 6:00 గంటల నుండి మునగపాక గ్రామంలో ప్రారంభమై తిమ్మరాజుపేట, హరిపాలెం, కొండకర్ల, అచ్యుతాపురం, మడుతురు, వెదురువాడ, వెంకటాపురం, హరిపురం నుండి రాంబల్లి గ్రామం మీదుగా నారాయణపురంలో జోనూ 2 సభ్యులకు " ప్రేమప్రవాహిని" రథయాత్ర ను మద్యమనం 2.30 గంటలుకు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షుడు సన్యాసి నాయుడు జోనూ 1 ఇంచార్జ్ రామారావు, పట్నాయక్ , ప్రసాద్ , సుబ్రహ్మణ్యం స్వామి ,మౌళి , శివ గారు, అశోక్ వర్మ ఆది నాగేశ్వరరావు శేషమూర్తి రాజు , బుద్ధ సత్య మరియు గ్రామ కన్వీనర్లు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## భూస్కాంపై భగ్గుమన్న కింతాడ పంచాయతీ జోగన్నపాలెం బాధితులు

**కే కోటపాడు, మే 18, మేజర్‌న్యూస్:** మండలంలోని కింతాడ పంచాయతీ శివారు జోగన్నపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నేత,మాజీ సర్పంచ్ బండారు అరుణకుమారి భర్త బండారు నరసింహ నాయుడు, అతని కుటుంబ సభ్యులు చేసిన భూస్కాంపై గ్రామానికి చెందిన బాధితులు స్థానిక



గంగాభవాని ఆలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భగ్గుమన్నారు. ఇప్పటికే మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను బండారు నరసింహనాయుడు భూమాయపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకొని బాధితులందరికి న్యాయం చేయాలని ఆదేశించినప్పటికీ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాత ముత్తాతల నుంచి మా ఆధీనంలో లోనూ, సాగులోనూ ఉన్న భూములపై పలు బ్యాంకులలో సుమారు 5 కోట్ల రూపాయాల రుణాలు తీసుకోవడమే కాకుండా తిరిగి ఏళ్ల తరబడి తీసుకున్న అప్పులను వసూలు చేయకుండా బ్యాంకు అదికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. పేద రైతులు 10వేల రుణం తీసుకున్నా ఇంటిపైకి వచ్చి ఒత్తిడి చేసే బ్యాంకు అదికారులు మౌనం వహించడం వెనుక కూడా పెద్ద స్కాం ఉందని వారిపై కూడా దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ భూస్కాంలో ప్రధాన పాత్రధారులుగా ఉన్న స్థానిక రెవెన్యూ అధికారులు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు, బ్యాంకు అదికారులుపై లోతైన దర్యాప్తు జరిపి దోషులను అని తేలితే సస్పెండ్ చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే భూస్కాంకు పాల్పడిన మాజీ సర్పంచ్ భర్త టిడిపి కార్యకర్త బండారు నరసింహ నాయుడు, అతని కుటుంబ సభ్యులపై కూడా తగు చర్యలు తీసుకొని పేదల భూములన్నింటిని తిరిగి అప్పగించి న్యాయం చేసే వరకూ పోరాటం ఆగదని బాధితులు బండారు గంగా శ్రీనివాసరావు, కిలపర్తి అప్పల నాయుడు, కుబిరెడ్డి సన్నిబాబు, కుబిరెడ్డి అర్జున, బండారు అప్పల నాయుడు (బాబు), బండారు అప్పల నాయుడు (చిలక), బండారు అప్పల నాయుడు(కబడ్డీ) బండారు అప్పల నాయుడు (కెకెడి), కుబిరెడ్డి రాము, కుబిరెడ్డి లక్ష్మణ, కుబిరెడ్డీ శ్రీను, చింతి అచ్చన్న, కుబిరెడ్డి అర్జున, ఉమాదేవి, లీలావతి, బండారు లక్ష్మి, బండారు అప్పల నాయుడు, నారునాయుడు తదితరులు హెచ్చరించారు.

# క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్

## -టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస రూరల్, మే 18, మేజర్‌న్యూస్:** క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరం గ్రామంలో టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు ప్రారంభించడంపై నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు ఆమదాలవలస నియోజకవర్గం పుట్టినిల్లుని, ఎంతోమంది క్రీడాకారులు ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు క్రీడారంగం ద్వారా మూడు శాతం వరకు రిజర్వేషన్ అమలు చేసినట్లు తెలిపారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేస్తూ, క్రీడాకారులను మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ పోటీలు ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే కాసేపు బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతంగా జీవించేందుకు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, టిడిపి నాయకులు తమ్మినేని అమర్నాథ్, హనుమంతు బాలకృష్ణ, కోరుకొండ రమణ, చేపాన సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు, కర్లెమ్మ గ్రామాల్లో చెక్ డాం లు పరిశీలన



**కొత్తూరు, మే 18, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కర్లెమ్మ, కొత్తూరు పంచాయతీ లలో చెక్ డాం లు, మదుములను ఇరిగేషన్ అధికారులు ఆదివారం పరిశీలించారు.ఇరిగేషన్ అధికారి పైల ప్రసాద్, తో సహా మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టిబాబు, బోర శ్రీరాములు ఉన్నారు.రానున్న వ్యవసాయ సీజన్ దృష్ట్యా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలు మేరకు చెక్ డాం లు, మదుములు పరిశీలనకు వచ్చారని తులసీ వర ప్రసాదరావు తెలియజేశారు. రైతులకు సాగునీరు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు మరమ్మత్తులు చేపట్టనున్నట్లు ఇరిగేషన్ ఎ ఇ పైల ప్రసాద్ తెలిపారు. వీటి మరమ్మత్తులకు ఉపాధి నిధులతో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట వైస్ యంపిపి తులసీ వర ప్రసాదరావు నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టీ బాబు, బోర శ్రీరాములు, పడాల వెంకటకృష్ణ, పెదకోట యతిరాజు, లోతుగెడ్డ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి అభిమానులు, సేవా తత్పురుషులు

## - ఎమ్యెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, మే 18, మేజర్‌న్యూస్:** నందమూరి అభిమానులు, సేవా తత్పురుషులని, ఎన్టీఆర్ అభిమానులు చేస్తున్న సేవలు అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్యెల్యే గొండు. శంకర్ అన్నారు. గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదినం సందర్భంగా నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు.శంకర్ స్థానిక సరస్వతి థియేటర్ వద్ద ఎన్టీఆర్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసినంతరం మాట్లాడుతూ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న చిత్రాలు ఆలోచింపజేస్తాయని, రాష్ట్ర నలుమూలల ఉండే ఆయన అభిమానులు చేస్తున్న సేవలు వర్ణించలేనివన్నారు. ఉచితవైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, చలివేంద్రాలు, క్రీడాపోటీలు, పేదవారికి ఆపన్నస్థులుగా నిలుస్తున్నారని, శ్రీకాకుళం జిల్లా జూనియర్ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు, స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ దుంగ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జన్మదినాన్ని వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానం చాటుకున్నారని, సేవలకు చిరునామగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ బృందం నిలుస్తుందని, దుంగ. శ్రీధర్ తోపాటు, కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ అధ్యక్షులు స్టేట్ వైడ్ కన్వీనర్ బుర్రి మదు ఆద్వర్యంలో రానున్న రెండు, మూడు రోజులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. దుంగ శ్రీధర్, మధు మాట్లాడుతూ మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భముగా జిల్లాలో నాలుగు రోజులు పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగు తుందని ఈ రోజు మధ్యాహ్నం యాచకులకు అన్నదాన కార్యక్రమము జరుగుతుంది అని రేపు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని సామాజిక సేవ ఒక బాధ్యతగా తీసుకున్నామని, జూనియర్ ఎన్టీఆర్ పేరిట ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. సరస్వతి థియేటర్ మేనేజర్ చిన్న రాజు గారు శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉపాధ్యకులు పి.గోవిందరావు, పి .శ్రీనివాసరావు, బొట్ట కామరాజు, వై. ప్రసాద్,బాడీ బిల్డర్ విజయ్, యు. గంగరాజు, అందవరపూ శ్రీనివాసరావు శ్రీనివాస కార్తిక్, సతీశ్, కె. లక్ష్మణ్ రెడ్డి, బాస్కర్, ఈశ్వర్ ,ఇంటిశంకర్, సిహెచ్.రమణ,కరణం సురేష్ కుమార్ సుభాష్ చౌదరి, జగదీష్,మట్ట రాజు, అల్లక మల్లికార్జున టీం తారక్ ట్రస్ట్ సభ్యులు వాసుపల్లి నరసింహ మూర్తి, మోఖర షణ్ముఖ,నేతాజీ, ప్రకాష్,సురేష్, తారక్, పోలీస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా స్టార్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ నిర్వహిస్తున్న బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా, పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్, శ్రీకాకుళం జిల్లా కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్, నందమూరి అభిమానులు, సుమారుగా 300 మంది అభిమానులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కొత్తూరు, మే 18, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నేరడి, మెట్టూరు బిట్ 3లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను వైయస్సార్ పార్టీ క్రమ శిక్షణ కమిటీ రాష్ట్ర సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం పరామర్శించారు. నేరడి సర్పంచ్ నక్క చిన్నమ్మడు అత్త అక్కమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం తో ఆమె కుటుంబస్తులను పరామర్శించారు, ఆమె చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మెట్టూరు బిట్ 3 లో గొట్ట రమణమ్మ అత్త మృతి చెందడం తో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె వెంట కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, నిమ్మగడ్డ కృష్ణమూర్తి,విలక్ష్మీనారాయణ ,సొంట్యా న తమ్మి నాయుడు, అంపిలి బుచ్చిబాబు , పోర్ణ గోవిందరావు పిన్నింటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులకు జోహార్లు

## : జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్




**నరసన్నపేట, మే 18, మేజర్‌న్యూస్:** పహల్గాం దాడి అనంతరము "సింధూర్ ఆపరేషన్ "తో భారత సైనికులు ప్రపంచానికి భారతదేశ ధైర్య సాహసాలను తెలియజేశారని, ఉగ్రవాదులను తుదముట్టించడంలో శత్రుద్దేశాన్ని మట్టి కరిపించడంలో చూపించిన సైనికుల వీరత్వానికి దేశ ప్రజలందరూ సెల్యూట్ చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ అన్నారు. భారత్ సార్వభౌమాధికారానికి ఎవరు సవాలు చేసినా ఇటువంటి జవాబే ఇచ్చేందుకు భారత సైనికుల సిద్ధంగా ఉన్నారని, వారందరికీ భారత జాతీ మొత్తం సహకరిస్తుందని, జాతి సమైక్యతకు భంగం కలిగించే శక్తుల పట్ల సైనికులు చూపే చొరవకు తమ వంతు సాయం అందించేందుకు భారతదేశ యువత ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా సైనికుల వీరత్వము , ప్రధాన మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి చూపిన చొరవ అమోఘమైనదని కొనియాడారు.ప్రపంచానికి భారతదేశ సత్తా చాటిన వీర సైనికులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జయహో నినాదాలతో తిరంగా ర్యాలీలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ ఉత్సాహముతో ముందుకు సాగారు . పట్టణంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో జనసేన సైనికులు, మాజీ సైనికులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# ఏపీఓ స్వగ్రామంలో... చెరువును కప్పేస్తున్నారు



**సంతబొమ్మాలి, మే 18, మేజర్‌న్యూస్:** ఎవరన్నా సామెతల తయారయింది సంతబొమ్మాలి మండల ఉపాధి ఏపీవో పంగ నరసింహామూర్తి పరిస్థితి. ఇటీవల జిల్లా కలెక్టర్ చివాట్లు పెట్టిన ఏపీవో తీరులో మార్పు లేదని అనిపిస్తుంది. ఏపీవో స్వగ్రామైన చెట్లతాండ్ర గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న పెద్ద చెరువును కప్పేస్తున్నరు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి చెరువును ఆదివారం కప్పేస్తున్నారు. దీనిపై కొందరు ప్రశ్నించిన గ్రామ అవసరాల కోసం చెరువును కొంతమేరకు కప్పేస్తున్నామని చెప్తున్నారు. చెరువులో నీరు నిల్వ ఉండడం వలన రైతులకు ఎంతగానో ఉపయోగపడేదని ఇప్పుడు కప్పయడంతో భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని పలువురు రైతులంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి చెరువులో పనులు జరుగుతున్న ఏపీవో నరసింహామూర్తి పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలలో గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఏపీవో ఆధ్వర్యంలోనే చెరువులను కప్పేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## 82వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంప్



**భీమునిపట్నం, మే 18, మేజర్‌న్యూస్:** స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 82వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఆదివారం మెడికల్ క్యాంపు లో 95మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హెూమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి. జగన్నాధ రావు, టి.జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే. ఎస్. ఎన్. మూర్తి, కె.చంద్ర శేఖర్, కే. వి. భానోజీరావు, కే. శ్రీనివాసరావు మరియు ఫౌండేషన్ సభ్యులు వి. రాంబాబు ,వి. శ్రీనివాసరావు,ఎం శంకర్,ఎన్. కిషోర్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి, ఇంటర్ డిగ్రీ పాసైన విద్యార్థులుకు శుభవార్త



**ఆనందపురం, మే 18, మేజర్‌న్యూస్:** ప్రముఖ విద్యావేత్త నిత్యకృషీవలుడు నిస్వార్ధ పరుడు అజాత శత్రువు విద్యారంగంలో మూడు దశాబ్దాలు పైబడి అనుభవం కలిగి విశేష సేవలందించిన విద్యావేత్త డాక్టర్ ముబ్బర్ల రామజోగినాయుడు సలహాతో వారి కుమారుడు ముచ్చర్ల జ్యోతి ఆదిత్య స్వరూప్ సారథ్యంలో యం ఆర్ జె నాయుడు ఉషాదేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లాంగ్ టర్మ్ ఎంసెట్ కోచింగ్తోపాటు డిగ్రీ ఇంటర్ ట్యూషన్ ఆల్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ అతి తక్కువ ఫీజుతో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అద్భుతమైన విద్యాభోధన అందిస్తామని ట్రస్ట్ ఫౌండర్ జోగి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహెూదయ విద్యా సంస్థల చైర్మన్ దొంతల రమేష్ సలహా మండల సభ్యులు బోధ ఆదినారాయణ వైజాగ్ కార్పొరేటర్ పులి రాజు బోయపాలెం టిడిపి లీడర్ బొట్ట శ్రీను మహెూదయ మాజీ డైరెక్టర్లు పతివాడ రమణ మీసాల అప్పలరాజు మహెూదయ పూర్వ విద్యార్థులు బంధువులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లుకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ.వాసు నాయుడు



**ఆనందపురం, మే 18, మేజర్‌న్యూస్:** రౌడీ షీటర్ లు అందరూ సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చింత. వాసు నాయుడు తెలిపారు. ఆదివారం స్టేషన్లో రౌడీషీర్లతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి రౌడీ షీట్లు అందరూ ఎటువంటి తగాదాల్లో నైనా ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఉండకూడదని, అలా జరిగితే పి డి యాక్ట్ ద్వారా నగర బహిష్కరణ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. వారం వారం తప్పనిసరిగా స్థానిక స్టేషన్లో హాజరు అవ్వాలని పదేపదే చెబుతున్న మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ వాసు నాయుడు తెలిపారు.

# సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం

- నాటి నుంచి నేటివరకు నాలుగు దశాబ్దాలుగా పార్టీని ఆదరిస్తుంది కార్యకర్తలే
- కార్యకర్తల సేవలను ఎప్పుడూ పార్టీ విస్మరించదు
- సుజల స్రవంతి ద్వారా ఉత్తరాంధ్రాకు తాగు, సాగునీరు అందిస్తాం
- 2026 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- రూ. 1200 వందల కోట్ల రూపాయిలతో స్వచ్ఛమైన తాగునీరుకు నిధులు మంజూరు
- రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా టెక్కలి నియోజక వర్గం అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర వ్యవపాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- పండగ వాతావరణంలో జరిగిన నియోజక వర్గ మినీ మహానాడు

**కోటబొమ్మాళి, మే 18, మేజర్‌న్యూస్:** సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం అని, పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, నేడు కార్యకర్తల త్యాగఫలమే నేటికి నాలుగు దశాబ్ధాలు కావస్తున్నా గ్రామ స్థాయిలో పార్టీ ఇంత పటిష్టంగా ఉంది అంటే అది కేవలం కార్యకర్తల వలనే సాధ్యమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం ఎన్టీఆర్ ఆర్ భవన్‌లో నిర్విహించిన నియోజక వర్గ మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో సంక్షేమం వెలుగులు నింపాలనే లక్ష్యంతో దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.

నేటికి 43 సంసవత్సరాలు పూర్తి చేసుకుని 44 సంవత్సరంలోకి ప్రవేశించడం జరిగిందన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా , సమస్యలు వచ్చినా వాటన్నింటినీ అధిగమించి రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న మన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని అన్నారు. ఆయన సమర్ధవంతంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకు వెలుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కోటి మందికి పైగా సభ్యత్వనమోదు జరగడం ఆనందంగా ఉందన్నారు.

యువ నాయకులు నారా లోకేష్ గారు ఆధ్వర్యంలో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ను అందుబాటులోకి తీసుకు వచ్చారని వాటిని వినియోగించు కోవాలని సూచించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన సాగింది గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన సాగిందని, తీవ్రస్థాయిలో మండి పడ్డారు. కార్యకర్తలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితులు చూశామని అన్నారు. 2024 తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చన తరువాత ఇటు ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు స్వేచ్ఛవచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు.

ప్రజల ప్రాణాలు పనంగా పెట్టి మధ్యపాన నిషేదం అని చెప్పి మద్యాంధ్ర ప్రదేశ్ గా మార్చారని విమర్శించారు. న్యాయం ఎప్పుడూ గెలుస్తుందని నమ్మిన వ్యక్తినని ,, చట్టం తన పని తాను చేసుకుంటుందని అందుకే నేడు మధ్యం కేసులో ఒక్కొక్కరూ లోనికి వెలుతున్నారని విషయాన్ని గుర్తు చేశారు. తాము కక్షరాజకీయాలం ప్రారంభిస్తే వైసీపీ నాయకులు ఒక్కరూ కూడా మిగలరని



అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 3.5 లక్షల ఫించన్లు తొలగించారని, పార్టీ నాయకులు వనే తొలగించారని, ముఖ్య మంత్రి గారితో మాట్లాడి వాటిని మరల పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. అదేవిధంగా సుమారు లక్షకు పైగా వితంతు ఫించన్లు ఆపేశారని వాటిని కూడా పుణరుద్ధరించామని జూన్ 12 న వారందరికీ అందించడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామపంచాయితీలు నిర్వీర్యం చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి ఒక్కపైసాకూడా గ్రామాల అబివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. సృజల స్రవంతి పథకం ద్వారా ఉత్తరాంధ్రాకు గోదావరి జలాలు తీసుకు వచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 2026 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న మూలపేట పోర్టును అతి త్వరలో పూర్తి చేయడం జరుగుందని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలు సాల్ట్ భూమి ఉందని ఆ భూమిని ప్రరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మత్స్యకారులకు 20 వేల రూపాయలు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలోనే మోడల్ నియోజక వర్గంగా టెక్కలి రాష్ట్రంలోనే మోడల్ నియోజక వర్గంగా టెక్కలిని తీర్చి దిద్దడం జరుగుతుందని అన్నారు. 2029 నాటికి అన్ని గ్రామాల్లో తారురోడ్లు, మౌలికసదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందని చెప్పడం జరిగిందని అందులో భాగంగా రూ. 12 వందల కోట్లతో పనులు చేపట్టడం జరుగుతుందని , నిధులు కూడా మంజూరు అయ్యాయని అన్నారు.తొలుత టెక్కలి, నరసన్నపేట నియోజక వర్గానికి తొలివిడతా ఈ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

**మహానాడు విజయవంతం చేయండి-** ఈ నెల 27 నుంచి 29 వరకు కడపలో పండగ వాతావరణంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని పార్టీ నాయకులను కోరారు. పార్టీ చరిత్రలో ఎప్పుడూ కడపలో నిర్వహించలేదని అన్నారు. పార్టీ ఆవిర్బావం తరువాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మెజార్టీ సాధించామని ఈ పండగను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు పి. ఆజయ్‌కుమార్, జీరు భీమారావు, బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, ఎల్.ఎల్. నాయుడు, తదితరతులు పాల్గొన్నారు.



## ఏబులం గ్రామంలో దోమల మందు పిచికారి పనులు..

**: సబ్ యూనిట్ అధికారి. కన్నబాబు**



(ఏబులం గ్రామంలో స్ప్రేయింగ్ పనులు)

**చింతపల్లి, మే 18, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లో ని ,7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, ఎంపిక చేసిన గ్రామా ల్లో దోమల మందు పిచికారి (స్ప్రేయింగ్) పనులు జరుగు తున్నాయని, సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి ఈ దోమల మందు పిచికారి పనులు పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన కొన్ని గ్రామాల్లో స్ప్రేయింగ్ పనులు పూర్తయ్యాయని, మరికొన్ని గ్రామాలలో పూర్తి కావలసి ఉందని ఆయన అన్నారు. సబ్ యూనిట్ పరిధిలోని సీలేరు, దారకొండ, సప్పర్ల, గూడెం కొత్త వీధి, ఆర్ వి నగర్,జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉన్నాయని అన్నారు వీటి పరిధిలో 131 గ్రామాలను దోమల మందు పిచికారి పనుల నిమిత్తము మొదటి విడతగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని కొన్ని గ్రామాలలో స్ప్రేయింగ్ పనులు పూర్తయ్యాయని, మరికొన్ని గ్రామాల్లో ప్రస్తుతం స్ప్రేయింగ్ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఇటీవల పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామల లో స్ప్రేయింగ్ పనులు నిర్వహించిన విషయం తెలిసిందేనన్నారు.ఈ మేరకు శని, ,ఆదివారాలలో గూడెం కొత్త వీధి మండలం లోని రింతాడ – 2 గ్రామ సచివాలయం పరిధిలోని ఏబులం గ్రామంలో ఏ సి ఎం 5% దోమల మందు పిచికారి (స్ప్రేయింగ్) పనులు చేపట్ట డం జరిగిందని ఆయన అన్నా రు. ఈ మేరకు స్ప్రేయింగ్ సిబ్బందికి దోమల మందు పిచికారి పనులపై పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గృహంలోగల ఇంటి లోపల, పూర్తిగా స్ప్రేయింగ్ చేయాలని సిబ్బంది సూచించినట్లు ఆయన తెలిపారు అదే క్రమంలో స్ప్రేయింగ్ పనులకు సంబంధించి, సంబంధిత గృహ యజమానులతో పాటు గ్రామస్తులు, స్ప్రేయింగ్ పను లు చేయుచున్న సిబ్బంది కి పూర్తి స్థాయిలో సహకరించా లని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో దోమల మందు పిచికారి చేసిన గోడలపై అలకడం ,సున్నం వేయడం వంటి పనులు చేయరాదని ఈ సందర్భంగా గృహ యజమా నులను కోరినట్లు ఆయన తెలిపారు.

## రైల్ రోకో కార్యక్రమానికి అనుమతులు లేవు

**దుంబ్రిగుడ, మే18, మేజర్‌న్యూస్:** ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ రైలు రోకో కార్యక్రమానికి పిలుపు ఇచ్చారని, ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లేవని దుంబ్రిగుడ ఎస్సై పాపి నాయుడు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమంలో ఎవరు కూడా పాల్గొనవద్దని పోలీస్ శాఖ సూచించారు. ఎవరైనా సరే ఈ చట్ట వ్యతిరేక కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే రైల్వే యాక్ట్ ప్రకారం ,ఇతర చట్టాల ప్రకారం యావజ్జీ వకఠినకారాగా శిక్షతో కూడిన చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనం ను ఢీ కొట్టిన ఆర్ టి సి బస్

**– ఒకరు మృతి, ఇరువురికి గాయాలు.**

**– గాయపడిన వారిని ఆస్పత్రికి తరలింపు.**



**చింతపల్లి, మే 18, మేజర్‌న్యూస్:** ఆర్ టి సి. బస్ – ద్విచక్ర వాహనం ను ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయ పడిన వారిని వైద్య చికిత్సలు నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చింతపల్లి – నర్సీపట్నం ప్రధాన రహదారి లోని ,రౌ రింతాడ గ్రామ సమీపములో ఈ సంఘటన ఆదివారం జరిగింది.. భద్రాచలం నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్ టి సి బస్సు రౌ రింతాడ గ్రామ సమీపం లోని ద్విచక్ర వాహనాన్ని బలం గా ఢీకొట్టడంతో పెంటపాడు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనాల మెకానిక్ చంద్రరావు (40) మృతి చెందాడు. ఆయన భార్య, కుమారుడు తీవ్రంగా గాయపడటం తో వైద్య చికిత్సలు నిమిత్తము క్షతగాత్రులను హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు బస్సు – ద్విచక్ర వాహనం ప్రమాదం చోటు చేసుకున్న రౌ రింతాడ గ్రామ సమీప ప్రధాన రహదారి ప్రాంతమంతా క్షతగాత్రుల రోదనలతో హృదయ విదారకంగా తయారైంది. సౌమ్యుడి గా మంచి గుర్తింపు ఉన్న చంద్రరావు మరణంతో పెంటపాడు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## కార్పొరేటర్లు సామాజిక సేవ చేయాలి: మేయర్ పీలా



**పెదగంట్యాడ, మే 18, మేజర్‌న్యూస్:** ప్రజా సేవతో పాటు సామాజిక సేవ చేసినప్పుడే ఏ నాయకుడికైనా సమాజంలో గుర్తింపు లభిస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు.జీవిఎంసీ 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పుట్టినరోజు సందర్భంగా దయాల్ నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా మేయర్ పాల్గొని మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధిలో కార్పొరేటర్ల పాత్ర చాలా కీలకమన్నారు.కూటమి పాలనలో విశాఖ నగరం మరింత ప్రగతి సాధించనుందని అన్నారు.నిరంతరం వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న నరసింహ పాత్రుడు ప్రజా సేవలో మరింతగా రాణించాలని కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు,పల్లా శ్రీనివాస్,దల్లి గోవింద్,రాజాన రామారావు,తిప్పల వంశీరెడ్డి,ఉరుకూటి చందు, బొండా జగన్, టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అభిమానులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్పొరేటర్ బిఎన్ పాత్రుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్ రోకో చేపడితే చర్యలు తప్పవు : పోలీసుల హెచ్చరిక



(ఆదివాసీ నేతకు నోటీసు అందజేస్తున్న పోలీసు)

**అరకులోయ, మే18, మేజర్‌న్యూస్:** అరకులోయలో ఈనెల 19వ తేదీ సోమవారం రైల్ రోకో చేపడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలన్న డిమాండ్ తో గిరిజనులు రైల్ రోకో కార్యక్రమానికి పూనుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ పోలీసులు నోటీసులు జారీ చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులకు రైల్ రోకో కార్యక్రమం చేపట్టవద్దంటూ నోటీసులు పంపారు.తమ హెచ్చరికలను బేఖాతరు చేసి రైల్ రోకో చేపడితే రైల్వేశాఖ చట్టప్రకారం ఆందోళన కారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నోటీసులో పోలీసులు పేర్కొన్నారు. స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ కో కన్వీనర్ టి.కృష్ణారావుకు పోలీసులు ఆదివారం నోటీసులు అందజేసి హెచ్చరించారు.అయితే పోలీసుల హెచ్చరికలకు భయపడేది లేదని ఆదివాసులు చెబుతున్నారు. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కోసం శాంతియుతంగా రైల్ రోకో కార్యక్రమం చేపట్టే గిరిజనులకు అనుమతి మంజూరు చేయాల్సిన పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తూ నోటీసులు జారీ చేయడం తగదని ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు కుడుముల. కాంతారావు, పాచిపెంట. అప్పలనర్స,సమర్ది.మాణిక్యం, కె.కె.జయప్రసాద్, కె.రాధాకృష్ణ, ఎస్.ధర్మన్న పడాల్,కె.సుబ్రహ్మణ్యం, పి.ప్రసాద్,కిల్లో. సురేంద్ర,పొద్దు.బాలదేవ్, వంతల.నాగేశ్వర రావు, ఎస్. బాలకృష్ణ,దేవముడు, రాంబాబు, మల్లేష్,నాగేంద్ర, ఐసు బాబు పేర్కొన్నారు. ఏజెన్సీలో టీచర్ పోస్టులు ఆదివాసీలతోనే భర్తీ చేయాలని,కూటమి ప్రభుత్వం తాజాగా జారీచేసిన మెగా డీఎస్సీ ఉత్తర్వుల నుంచి ఏజెన్సీ ప్రాంత పోస్టులు మినహాయించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ అందజేసినట్టు వారు తెలిపారు.ఈ మేరకు ఆదివాసీ ప్రజానీకం, నిరుద్యోగులు, గిరిజన ఉద్యోగులు, ప్రజా సంఘాల కార్యానిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి రైల్ రోకో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు కోరారు.

## అరకులోయలో రేపు మినీ మహానాడు



(స్థల పరిశీలన జరుపుతున్న టిడిపి నాయకులు)

**అరకులోయ, మే 18, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 20వ తేదీ మంగళవారం మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎస్.దొన్నుదొర తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు మహానాడుకు ముందు నియోజకవర్గంలో మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆయన విలేకరులకు ఆదివారం తెలిపారు. అరకులోయ నియోజకవర్గానికి సంబంధించి మినీ మహానాడు నిర్వాహణకు అవసరమైన స్థల సేకరణ జరిపామన్నారు. గిరిజన నేలపులకించేలా, పసుపు జెండా రెపరెపలాడేలా మినీ మహానాడు నిర్వహిస్తామని,ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిన తెలుగు తమ్ముళ్లు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతస్థాయిలో ప్రచారం చేపడుతున్నట్లు ఎస్. దొన్నుదొర తెలిపారు. పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, పద్మాపురం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మహాదేవ్, టిడిపి నాయకులు వెంకటరావు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## "తిరంగా యాత్ర" లో పాల్గొన్న వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్:**ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన నేపథ్యంలో త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సంఘీభావంగా విశాఖలో నిర్వహిస్తున్న తిరంగా యాత్ర కు తన సంఘీభావం తెలుపుతూ వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఆదివారం విశాఖ నగరంలో బీచ్ రోడ్డు పార్క్ హోటల్ నుండి కాళీమాత ఆలయం వరకు తిరంగ యాత్రలో కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ గారు , బీజేపీ ఎమ్మెల్యే శ్రీ విష్ణు కుమార్ రాజు గారు , దక్షిణ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గారు, తూర్పు ఎమ్మెల్యే శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారు, విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాస్ గారు ,మాజీ ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహా రావు గారు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ పి వి ఎన్ మాధవ్ గారు, బీజేపీ నగర అధ్యక్షుడు శ్రీ పరశురామ రాజు గారు , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు శ్రీ గండి బాబ్జి గారు,కూటమి కార్పొరేటర్ లు, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలతో కలిసి త్రివిధ దళాల సైనికులకు తెలిపారు.

సూర్య
సోమవారం 19 మే 2025

## దేశీయ విత్తనాల సేకరణ అభినందనీయం

### – మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

### – ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్:** పురాతనమైన దేశీయ విత్తనాల సేకరణ అభినందనీయం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ అభినందించారు. శనివారం స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శివాజీ పాలెం పార్క్ లో విభిన్న కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఎగ్జిబిషన్ ను తిలకించిన జిల్లా కలెక్టర్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎం ఎల్ ఎ వెలగపూడి రామకృష్ణారావు లు అభినందించారు. ఎంఎల్ఏ రామకృష్ణారావు వివరిస్తూ చాలా కాలంగా దేశీయ విత్తనాల సేకరణ, నగరంలో ఇళ్ల పైకప్పుల మీద కూరగాయలు ఆకుకూరలు పండ్లు పండించేందుకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కృషి చేస్తోందని అన్నారు . విద్యార్థుల చేత కోట్లాది సీడ్ బాల్స్ తయారు చేసి కొండల మీద వేస్తారని, సామాజిక వనాలు, పక్షులు గూళ్ళు పెట్టే చెట్లు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు పెంచడం ఈ సంస్థ గొప్పతనం అని వివరించారు. అలాగే ప్రక్కనే ఉన్న వనమాలి సిటిజి గ్రూప్ ఎగ్జిబిషన్ తిలకించిన తర్వాత వారిని అభినందించారు. మిద్దె తోటలు నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎడిసి డివి రమణ, సిఎంఒ హెచ్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, డిడి హార్టికల్చర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొత్సను కలిసిన 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు



**కూర్మన్నపాలెం, మే 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాజువాక తొలి శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య ఆధ్వర్యంలో వైస్సార్సీపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి సాలువా సత్కరించి మెమొంటో అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అలాగే వార్డులో పార్టీ చేపట్టే ప్రతీ కార్యక్రమాలను నిర్వహించాలని, అలాగే నియోజకవర్గంలో కూడా పార్టీ ఆదేశాలు పాటించి తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి గుర్తుంచుకుంటుందని అలాగే త్వరలోనే జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు, నియోజకవర్గం కమిటీలు వేస్తామని వార్డు కమిటీలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, కర్రి నాగేశ్వరరావు, గుంట్ల శ్రీను, వాండ్రాసి సన్యాసిరావు, మార్పు గోవిందా, సిరా త్రినాథ్ యాదవ్, రాంబిల్లి రాజు, ప్రగఢ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## నల్లి ధర్మారావుకు ఆచార్య చందు సుబ్బారావు సాహితీ పురస్కారం



**అక్కయ్యపాలెం, మే 18, మేజర్‌న్యూస్:** భారతదేశం లాంటి సంక్లిష్టమైన దేశంలో పుట్టడం గర్వకారణమని, ప్రపంచంలో ఏ దేశం కూడా మనకు తీసిపోదని పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.ముత్యాల నాయుడు అన్నారు. ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఏటా అందిస్తున్న సాహితీ పురస్కారం ఈ ఏడాది శ్రీకాకుళానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ కవి, రచయిత నల్లి ధర్మారావుకు ప్రదానం చేశారు. ఆదివారం విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగిన పురస్కార సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ మాజీ వీసీ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు చేతుల మీదుగా నల్లి ధర్మారావుకు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ముత్యాల నాయుడు మాట్లాడుతూ మన పుట్టుకతో పాటు పుట్టడానికి గల జన్మ రహస్యాన్ని తెలుసుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడుతున్న వారిని గౌరవించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ క్రమంలో నల్లి ధర్మారావుకు చందు సుబ్బారావు సాహితీ పురస్కారం ఇవ్వాలనే ఆలోచన గొప్పదన్నారు.పుట్టినందుకు జీవితం సాఫల్యం కావాలంటే ఇలాంటి కార్యక్రమాలు చేయడమేనన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన చందు ట్రస్ట్ చైర్మన్, యూపీఎస్సీ మాజీ సభ్యులు ఆచార్య కేయస్. చలం అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహితీ విలువల గూర్చి మాట్లాడుతూ దిగజారి పోతున్న తెలుగు భాష గూర్చి కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. తెలుగు భాష కళింగాంధ్ర లోనే పుట్టింది అన్నారు. ఈ ప్రాంతం వారు సంస్కృతిక వారసులని మన అస్తిత్వాన్ని చాటుకోవడంటే చరిత్ర తిరిగి రాయాల్సిన అవసరం ఉంది అన్నారు. సామాజిక న్యాయం కోసం సాహిత్య అభివృద్ధికి పాటుపడుతున్న నల్లి ధర్మారావుకు ఈ అవార్డు ఇవ్వడం సముచితమన్నారు. సాహితీ సమాజానికి నల్లి ధర్మారావు అవసరం ఉందన్నారు. గుర్రం జాషువా, చిలకమర్తి వారి రచనల్ని విశదీకరించారు. ఉత్తరాంధ్ర సాహితీ వైభవాన్ని ప్రస్తుతించారు. చందు సుబ్బారావు సాహిత్యాన్ని గుర్తు చేశారు. పురస్కార ప్రదాత ఆచార్య చందు సుబ్బారావు ప్రసంగిస్తూ సైన్స్ మానవాళికి వాస్తవాన్ని అందిస్తుందని ,సమాజ పురోగతికి దోహదపడుతున్నారు ., సాహిత్యం, సైన్స్ మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించారు. భారతదేశ ఐకమత్యంలోని గొప్పతనాన్ని వివరించారు. ఈ దేశంలో పుట్టడమే అదృష్టమని చెప్పుకొచ్చారు. కార్ల్ మార్క్స్ మాటలు సమాజానికి ఏ విధంగా ఉపయోగ పడుతుందో చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛ సమానత్వం అని పేర్కొన్నారు. అతను గీతాలు చెతన్యవంతమైనవని, అతను ప్రజాకవి అని, రాటుదేలిన రచయిత అని చెప్పారు. చందు సుబ్బారావు సాహిత్యం గురించి ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, తెలుగు భాషా ప్రగతిని వివరించారు. ఉత్తరాంధ్ర సాహిత్య వైభవాన్ని విశదీకరించారు. తెలుగు సాహిత్య విమర్శలో చందు సుబ్బారావుది ప్రత్యేక శైలి, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వారని కొనియాడారు. చందు సుబ్బారావు కు వచ్చిన అవార్డులు, అతని రచనల్ని గుర్తు చేశారు. 60 విమర్శనా వ్యాసాలు రాశారని చెప్పారు. అతని విమర్శలో నిజాయితీ ఉంటుందని, సూటిగా చెప్పదలుచుకున్నది చెప్పేస్తారన్నారు. **వెనుకబాటుతనం ఉన్న చోట తిరుగుబాటు ఉంటుంది.** పురస్కార గ్రహీత నల్లి ధర్మారావు మాట్లాడుతూ చందు సుబ్బారావు హృదయాన్ని గెలవడం తన అదృష్టమన్నారు. తెలుగు భాషను ఇంకా భావజాలం సమస్య వెంటాడుతుందన్నారు. , దాని నుంచి బయట పడాల్సిన అవసరం ఉందని, సంస్కృతి ధ్వంసమవుతున్న తరుణంలో జాగ్రత్త పడాల్సిన అవసరం కూడా ఉందన్నారు. వెనుకబాటు తనము ఉన్న చోట, తిరుగుబాటు ఉంటుందన్నారు. నిజమైన చరిత్ర ఎవరూ మాట్లాడడం లేదన్నారు. ఉత్తరాంధ్ర నదులకు పవిత్రత లోపించడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు. వాస్తవాలు అధ్యయనం చేయాలన్నారు. అందరూ సమానంగా ఉండాలనుకోవడమే మానవత్వన్నారు. ఆచార్య చలం తనకు స్ఫూర్తినిచ్చారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. 'మసిపూసిన చెక్కిలిపై' అనే స్వీయ గేయాన్ని పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డివి సూర్యరావు చందు సుబ్బారావు రచనలు, చేసిన సాహిత్య విమర్శలను వివరించారు. ఎస్.హనుమంతరావు, పీఏ రాజు, బసుపోతన, హరి వెంకటరమణ, గరిమ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి దుర్గ అమ్మవారు మహోత్సవం



**అక్కయ్యపాలెం, మే 18, మేజర్‌న్యూస్:** విశాఖ.ఎంవిపి కాలనీ. మువ్వల పాలెం. గొల్ల వీధి పరిసర గ్రామ ప్రజల ఆరాధ్య దైవం. శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి దుర్గ అమ్మవారు పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పసుపు కొమ్ముల అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మూడు రోజులు పాటు అమ్మవారికి ప్రత్యక్ష పూజలు. నిర్వహించి ఉన్నారు. .ఆదివారం నీలాభిషేకం,



సోమవారం తోలేల్లు, మంగళవారం పండుగ జాతర అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అమ్మవారు పండుగను ఈ ఏడాది కూడా సాంప్రదాయబద్ధంగా జరిపించాలని కమిటీ నిర్ణయించింది. ఆదివారం తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాత సేవ, మేలుకొలుపు, ఆరాధన సేవలు జరిగిగాయి. అనంతరం భక్తులందరికీ అమ్మవారు దర్శన భాగ్యం కల్పించారు. ప్రసాదం, భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు... సందర్భంగా నిర్వహించిన విశేష సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులు ను విశేషంగా అలరించాయి.. శ్రీశ్రీ శ్రీ కనక మహాలక్ష్మి దుర్గ అమ్మవారిని 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగ వేణి, పోలారావు దంపతులు దర్శించుకున్నారు. ఆలయం కమిటీ ప్రెసిడెంట్ శీను, సెక్రెటరీ మువ్వల నరేష్ , కమిటీ అధ్యక్షుడు మువ్వల సురేష్, కోశాధికారి జానకి వరప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యక్ష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ దుర్గామాంబ అమ్మవారి జాతర మహోత్సవములు



**అక్కయ్యపాలెం, మే 17, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం .కైలాసపురం రోడ్, శాంతినగర్ లో ఉన్న 16గ్రామముల ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ దుర్గమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం ప్రధాన పండుగ (పరస) ఘనంగా జరిగింది. ఈ మహోత్సవం లో భాగంగా ఉదయం 6గంటల నుండి అమ్మవారికి పసుపు కుంకుమ లతో విశేష అభిషేకములు, సాయంత్రం 6గంటల నుండి అమ్మవారికి ఘటములతో, నేల డ్యాన్స్ లు మరియు మందు గుండు సామాగ్రి తో గొప్ప ఊరేగింపు, జరిగింది.. రాత్రి స్టేజ్ పోగ్రామ్స్, రేలా రేలా జానపద గీతాలు, మిలినం ఆర్కెస్ట్రా, పలు సాంస్కృతిక కార్యక్రమలు భారీ విద్యుత్ లైటింగ్ తో శ్రీ శ్రీ శ్రీ దుర్గమాంబ అమ్మవారి జాతర మహోత్సవం కనులపండువగ జరిగింది. శ్రీ శ్రీ శ్రీ దుర్గమాంబ అమ్మవారి జాతర పురస్కరించుకొని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు, టీడీపీ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి వేలంకి భరత్, నేషనల్ పోర్ట్ ట్రస్ట్ యూనియన్ అధ్యక్షులు గొర్లె చందు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరనియోజకవర్గం బీజేపీ లీడర్ సురేష్ బాబు, స్థానిక లీడర్లు ఎల్ కృష్ణ, రవి, ఎం శ్రీను, కాశి, రొంగల శ్రీను, వెంకట రమణ, యూత్ లీడర్లు వినయ్, తరుణ్, హేమంత్ తదితరులు పాల్గొరు.గత 30 సవంత్సరాలు నుండి శ్రీ శ్రీ శ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగ వైభవంగా నిర్వాహిస్తునట్టు నిర్వాకులు తెలిపారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శిగా మునకాల శ్రీనివాస్ ఎన్నిక




**బొబ్బిలి,మే 18: మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి గా నాలుగువ సారి మునకాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.అలాగే కార్యదర్శులుగా గొల్లపల్లి తవుడు, కొలుసు వెంకట సత్యనారాయణ ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో పలు వార్డుల్లో త్రాగునీరు పారిశుద్ధ్యం సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రతి వార్డుల్లో పర్యటన చేస్తామని సంస్థలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి అన్నారు. 31 వార్డుల్లో పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు కోసం తాసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థలాల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు పాల్పడిన కబ్జాదారుల పైన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల స్థలాలు నకిలీ పట్టాలు వ్యవహారం పైన సమస్య పరిష్కారం అయ్యేవరకు పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం, వరకు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సుమారు 110 సంవత్సరాలు చరిత్ర కలిగిన పేద మధ్యతరగతి దళిత విద్యార్థులకు విద్యను అందించిన సిబిఎం పాఠశాల స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి స్థలం అమ్మకాలు చేసిన కొనుగోలు చేసిన వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలని, పాఠశాల రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయాలని యధావిధిగా పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణం స్వామి వారి వీధిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో 9 వ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ మహాసభ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆవేశంలో పట్టణ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఎన్నిక ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యులతోపాటు జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, నియోజకవర్గ కార్యదర్శి కండాపు ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ పంపిణీ



**రామభద్రపురం, మే18, మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని జన్నివలస గ్రామానికి చెందిన గెద్ద శరత్ గణేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 95వేల రూపాయల చెక్ ను బొబ్బిలి శాసనసభ్యుడు ఆర్ వి యస్ యస్ కే రంగారావు బేబినాయన అందచేసారు.ఈ మేరకు శనివారం సాయంత్రం బొబ్బిలి కోట శాసనసభ్యుని కేంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన లబ్దిదారులకు చెక్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆర్ధిక పరిస్థితిని బట్టి యన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తునే శాషనసభ్యుల సిఫార్సు మేరకు అవుసరమైన ఆర్ధిక సహాయం అందిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్ధిక సహాయం అందుకున్న కుటుంబాలు ముఖ్యమంత్రికి, శాసనసభ్యుడు బేబీనాయనకు క్రుతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్,ఉపాధ్యక్షుడు,జన్నివలస మాజీ సర్పంచ్ పత్తిగుళ్ళ యోగినాయుడు,పత్తిగుళ్ల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## "తిరంగా యాత్ర" లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

### - భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో భారీ ర్యాలీ



**విశాఖపట్నం, మే 18, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన నేపథ్యంలో త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కు సంఘీభావంగా విశాఖలో నిర్వహిస్తున్న తిరంగా యాత్ర కు తన సంఘీభావం తెలుపుతూ విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు ,దక్షిణ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆదివారం విశాఖ నగరంలో బీచ్ రోడ్డు పార్క్ హెూటల్ నుండి కాళీమాత ఆలయం వరకు తిరంగ యాత్రలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవాస వర్మ , బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఈస్ట్ ఎమ్మెల్యే లివెలగపూడి రామకృష్ణ బాబు , మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహా రావు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జి , వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ , బీజేపీ అధ్యక్షుడు పరశురామ రాజు , కార్పొరేటర్ లు, జన సైనికులు, వీర మహిళలు, టీడీపీ, బిజెపి, జనసేన శ్రేణులతో కలిసి త్రివిధ దళాల సైనికులకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ కు సంఘీభావం తెలుపుతూ , మన దేశ రక్షణకు భారత సైనికుల నిరంతర కృషి, శ్రమ, త్యాగం, పట్టుదల పట్టుకొమ్మలని తెలుపుతూ తిరంగా యాత్రలో వంశీకృష్ణ పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా భీమిలిలో ఆపరేషన్ సింధూర ర్యాలీ




**భీమునిపట్నం, మే 18, మేజర్‌న్యూస్:** ఆజాది, దేశభక్తి, సైనికుల త్యాగాలను ఘనంగా గుర్తు చేస్తూ, భీమిలి పట్నం నియోజకవర్గంలో "ఆపరేషన్ సింధూర" విజయోత్సవ ర్యాలీ నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని భీమిలి ప్రాంతానికి చెందిన మాజీ సైనికులు ఆధ్వర్యంలో నిర్వహించగా, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు, మహిళలు, పిల్లలు, దేశభక్తులు, ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారీ తిరంగా యాత్ర దేశభక్తిని చాటింది. ఇప్పటివరకు భీమిలిలో జరగని విధంగా, అత్యంత జాతీయభావంతో సాగిన ఈ ర్యాలీ ప్రజల మనసుల్లో దేశ భక్తిని రగిలించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు "భారత్ మాతాకీ జై", "ఇండియన్ ఆర్మీకి జై" వంటి నినాదాలతో గగనాన్ని చీల్చారు. ఈ ర్యాలీ భారతదేశాన్ని రక్షిస్తున్న సైనికుల పట్ల ప్రజల్లో ఉన్న గౌరవాన్ని, భక్తిని స్పష్టంగా చూపించింది. మాజీ సైనికుల సేవల పట్ల కృతజ్ఞతగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. సైనికుల స్ఫూర్తితో భీమిలి ప్రజలు దేశభక్తి ప్రదర్శించడం గర్వకారణం. ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, దేశం కోసం పనిచేసిన మరియు పనిచేస్తున్న సైనికులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, "జైహింద్" అంటూ కార్యక్రమాన్ని ముగించారు.

# శ్యామలాంబ అమ్మవారి పండుగకు పటిష్ట ఏర్పాట్లు: ఎస్పీ మాధవ్‌రెడ్డి





**పార్వతీపురం, సాలూరు, మే 18, మేజర్ న్యూస్ :**శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్భంగా సిరిమాను తిరిగే ప్రాంతాల్లో పురాతన భవంతులు, శిధిలావస్థలో ఉన్న భవంతులు గుర్తించి భద్రత ప్రమాణల దృష్ట్యా జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీసిరిమాను,ఘటాలు తిరిగే ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖతో , అదేవిధంగా భక్తులకు చేరువలో వైద్య సదుపాయం ఏర్పాట్లు ను ఆశాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు చేపట్టడం జరిగింది.శ్యామలాంబ అమ్మవారి ఆలయంను, సిరిమాను ఏర్పాట్లును జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.సాలూరు పట్టణంలో 18,19,20 తేదీల్లో జరిగే శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ పురస్కరించుకుని భక్తులకు సురక్షితమైన, సులభమైన అవాంఛనీయ జరగకుండాను, భక్తులు సులువుగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా పటిష్టమైన ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ రోజు శ్యామలాంబ అమ్మవారి ఆలయంను, సిరిమాను ఏర్పాట్లును, సిరిమాను,ఘటాలు తిరిగే మార్గాన్ని, సాంస్కృతిక కార్యక్రమాలు, వాహనాలు నిలుదల చేసే ప్రదేశాలను, పోలీస్ అధికారులు సిబ్బందికి కేటాయించిన బందోబస్తు ప్రతీ పాయింట్ను జిల్లా ఎస్పీ ఎస్.వి,మాధవ్ రెడ్డి, స్వయంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, పండగను శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 900 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బందోబస్తును 08 సెక్టార్లుగా విభజించి, రెండు షిఫ్టుల్లో బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తులు అమ్మవారిని సురక్షితమైన, సులభమైన దర్శనం చేసుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు. పండగ రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా, వాహనాల రెగ్యులేషను, ట్రాఫిక్, భక్తుల రద్దీని డ్రోన్స్ తో పర్యవేక్షిస్తామన్నారు. పండగ బందోబస్తును పాలకొండ డిఎస్పీ పర్యవేక్షిస్తారన్నారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ రద్దీ ని బట్టి డైవర్షన్ చేసే విధంగా ప్లాన్ అఫ్ యాక్షన్ రూపొదించు కొవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, జిల్లా ఎస్పీ అమ్మవారి ప్రధాన ఆలయం సందర్శించి, భక్తుల క్యూ లైన్స్, బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. భక్తుల క్యూ లైన్స్ కోసం ఏర్పాటు చేస్తున్న బ్యారికేడ్లు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టారు. సిరిమాను తయారీ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి, సిరిమాను తిరిగే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖాధికారుల సహాయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అదే విధంగా సిరిమాను తిరిగే ప్రాంతాల్లో పురాతన భవంతులు, శిధిలావస్థలో ఉన్న భవంతులు గుర్తించి భద్రత ప్రమాణల దృష్ట్యా జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, భక్తులకు చేరువలో వైద్య సదుపాయం ఏర్పాట్లు ను ఆశాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే ప్రదేశాలు వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్స్ దృడంగా ఉన్నాయా అని తనికీ చేసి స్టేజి ఏర్పాట్లను, ప్రజల రక్షణ కొరకు , అల్లర్లు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించినారు. వాహనాలు నిపుదల చేసే ప్రదేశాలు, సిసి కేమారాలు అనుసందానం చేసి పర్యవేక్షణ కొరకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించారు. అదేవిధంగా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి కేటాయించిన బందోబస్తు ప్రతీ పాయింట్ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, స్వయంగా పర్యవేక్షించారు. వారికీ భోజన వసతులు సకాలంలో అందేలా, మరియు ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, నిజాయితీగా నిర్వర్తించాలని, ప్రజలతో సిబ్బందిమర్యాదపూర్వకంగావ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, సాలూరు పట్టణ సిఐ అప్పలనాయుడు, ఎస్బీ సిఐ రంగనాథం, సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.